# ప్రజా తపన

prajathapana.com

News that matters




**సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.**

**- స్వామి వివేకానంద**


సంపుటి :01 సంచిక: 91 మంగళవారం 23 మే 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# పోర్టు రాకతో వాణిజ్య కార్యకలాపాలు విస్తరణ

**మచిలీపట్నం పోర్ట్ నిర్మాణ పనులను ప్రారంభించిన సీఎం జగన్**

**పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ.5,156 కోట్ల వ్యయంతో చేపట్టనున్న "మచిలీపట్నం పోర్టు**

**ప్రత్యక్షంగా, పరోక్షంగా 25వేల మందికి ఉపాధి**

**24-30 నెలల్లో పూర్తిచేయాలని లక్ష్యం రెండేళ్లలో బందరు పోర్టు పూర్తి- : సీఎం జగన్**


**ప్రజా తపన , బందరు**

ఆటంకాలను అధిగమించి బందర్ పోర్టు పనులు ప్రారంభించుకోగలిగామన్నారు ఏపీ సీఎం జగన్. బందరు ప్రజల చిరకాల స్వప్నం నెరవేరబోతుందన్నారు. మరో రెండేళ్లలో ఇక్కడ పెద్ద ఓడలు కనిపిస్తాయన్నారు. వేల మందికి ఉపాధి లభించబోతుందన్నారు. బందరు పోర్టుతో కృష్ణా జిల్లా చరిత్ర మారిపోనుందన్నారు సీఎం జగన్. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ఇబ్బందులు అధిగమించి పోర్టు

02



# మోడీకి ఫిజీ అత్యున్నత పురస్కారం



02

ది కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజీతో సత్కారం



## లక్ష్యం నెరవేరింది

**అందుకే రూ.2వేల నోటు ఉపసంహరించుకున్నాం-ఆర్బీఐ గవర్నర్**

**ప్రజా తపన ,ముంబాయి**

రూ. 2వేల నోట్లు ఉపసంహరణపై ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము అనుకున్న లక్ష్యం నెరవేరిందంటూ పేర్కొన్నారు. పెద్దనోట్ల రద్దు తర్వాత ఉపశమనం కోసమే రూ. 2వేల నోటు తీసుకువచ్చామని.. ఇప్పుడు ఆ లక్ష్యం నెరవేరింది.. అందుకే ఉపసంహరించుకుంటున్నామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. రూ. 2వేల స్థానంలో ఇప్పుడు సరిపడా నోట్లు ఉన్నాయన్నారు. భవిష్యత్‌లో వెయ్యి నోటు తెచ్చే యోచన కూడా లేదని శక్తికాంత దాస్ తెలిపారు. ఈలోగా ఎన్ని నోట్ల మార్పిడి, డిపాజిట్లు జరుగుతున్నాయో బ్యాంక్‌లు ఆర్బీఐకి చెప్పాల్సిందేని శక్తికాంత దాస్ స్పష్టంచేశారు. ఈ మేరకు సోమవారం మీడియాతో మాట్లాడారు. 50వేల విలువ దాటిన నోట్ల మార్పిడి, డిపాజిట్‌కి పాన్‌కార్డ్ తప్పనిసరని శక్తికాంతదాస్ తెలిపారు. నోట్ల మార్పిడి వ్యవహారంలో ఆర్బీఐ

# నింగికెగసిన సాహిత్య కెరటం

**ప్రజా తపన ,చెన్నై :**

సుప్రసిద్ధ కథకులు, విమర్శకులు, పరిశోధకులు, సంపాదకులైన ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి గారి మరణం తెలుగు సాహిత్య ప్రపంచానికి తీరని లోటని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్ర సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ అన్నారు. ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి గారి మరణ వార్త తెలియగానే ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సిబ్బందితో కలిసి ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ గారు వారికి నివాళులు అర్పించారు. సోమవారం తెల్లవారు జామున విశ్వనాథ రెడ్డి గారి మరణ వార్త తెలియగానే తెలుగు సాహిత్య ప్రపంచం దిగ్భ్రాంతికి గురైందని, ఉన్నట్టుండి గుండెపోటుతో వారు కీర్తి శేషులవ్వడాన్ని వారి అభిమానులు, ఆత్మీయులు జీర్ణించుకోలేక పోయారని ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ వాపోయారు. కేతు విశ్వనాథరెడ్డి గారి కలం నుండి జాలు వారిన వాన కూరిస్తే, తేడా, అమ్మవారి నవ్వు, కూలిన బురుజు, నమ్ముకున్న నేల వంటి వంద కథలు, బోధి, వేర్లు వంటి నవలికలు తెలుగు సాహిత్యంలో ఎంతో

02





## 27 వరకు గడువు ఇవ్వండి

**సీబీఐకి అవినాష్ రెడ్డి మరో లేఖ**

**ప్రజా తపన ,కర్నూలు**

వివేక హత్య కేసులో తీవ్ర ఆరోపమలు ఎదుర్కొంటున్న వైఎస్ఆర్‌సీపీ అవినాష్ రెడ్డి సీబీఐకి మరో లేఖ రాశారు. తన తల్లి

02

# దేశంలో మరెక్కడా లేనంతగా టీటీడీ హిందూ ధర్మ ప్రచారం




02

# సీనియర్ నటుడు శరత్‌బాబు కన్నుమూత

**ప్రజా తపన ,హైదరాబాద్**

నటుడు శరత్‌బాబు కన్నుమూశారు. ఆయన వయసు 71 సంవత్సరాలు. గతకొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న శరత్‌బాబు.. ఈరోజు తుదిశ్వాస విడిచారు. నెలరోజులకు పైగా శరత్‌బాబుకు ఏఐజీ హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు. అయితే, ఈరోజు ఉదయం ఆయన ఆరోగ్యం మరింత క్షీణించింది. శరీరం మొత్తం విషపూరితం కావడంతో కిడ్నీలు,

02



ఊపిరితిత్తులు, కాలేయం సహా ఇతర అవయవాలు దెబ్బతిని శరత్‌బాబు మరణించారని హాస్పిటల్ వర్గాలు వెల్లడించాయి. శరత్‌బాబు భౌతికకాయాన్ని చెన్నై తరలించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేసి.. సినీప్రియులను అలరించిన అలనాటి నటుడు శరత్‌బాబు? తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ సోమవారం మధ్యాహ్నం కన్నుమూశారు.. కిడ్నీ ఫెయిల్యూర్‌తో పాటు.. లంగ్స్ ఇష్యూతోనూ ఇబ్బంది పడుతున్న ఆయన కొంత కాలంగా చెన్నైలో చికిత్స తీసుకుంటున్నారు. అయితే పరిస్థితి విషమించడంతో? వైద్యుల సూచన ప్రకారం ఈ నెల 20న హైదరాబాద్‌లోని ంఎఉ హాస్పిటల్స్‌కు శరత్‌బాబును షిఫ్ట్ చేశారు.గత కొద్ది రోజులుగా ఏఐజీ హాస్పిటల్?లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న హీరో శరత్ బాబు సోమవారం మధ్యాహ్నం

# పోర్టు రాకతో వాణిజ్య కార్యకలాపాలు విస్తరణ

(మొదటిపేజీ తరువాయి)

నిర్మాణ పనులు చేపడుతున్నట్టు తెలిపారు. ఏపీ సీఎం జగన్ ఈరోజు మచిలీపట్నంలో పర్యటిస్తున్నారు. ఏళ్ల నాటి కల ఎట్టకేలకు సాకారం అయింది. బందర్ పోర్టు నిర్మాణ పనులను ఏపీ సీఎం జగన్ ప్రారంభించారు. సోమవారం ఉదయమే తపసిపూడి తీరంలో బ్రేక్ వాటర్ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం గంగమ్మకు ప్రత్యేక పూజలు చేసి పైలాన్ ఆవిష్కరించారు.

బందరు పోర్టు శంకుస్థాపన సందర్భంగా మచిలీపట్నంలో కోలాహలం నెలకొంది. భారీగా వైసీపీ శ్రేణులు తరలి వచ్చారు. వాళ్లను చూసిన ముఖ్యమంత్రి అభివాదం చేశారు. అక్కడి నుంచి జిల్లా పరిషత్ సెంటర్ లోని భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ బందరు పోర్టు గురించి వివరించారు. అదే టైంలో ప్రతిపక్షాలపై కూడా తీవ్ర విమర్శలు చేశారు. బందరుతో సముద్ర వర్తకానికి వందల ఏళ్ల చరిత్ర ఉందన్నారు సీఎం. ముంబై, చెన్నై మాదిరిగా బందరు మహానగరంగా ఎదిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఏళ్ల తరబడి నెరవేరని ఈ కల ఇప్పుడు నెరవేరుతోందని అన్నారు. ఆ పరిస్థితులన్నీ పూర్తిగా మారుస్తున్నామని భరోసా ఇచ్చారు. అన్ని కోర్టు కేసులను అధిగమించి, భూసేకరణ పూర్తిచేశామని చెప్పారు. అనుమతులన్నీ తీసుకొచ్చిన తర్వాత పనులు ప్రారంభించామని తెలియజేశారు. 5156 కోట్లతో నిర్మించి బందరు పోర్టులో నాలుగు బెర్తులు రాబోతున్నాయని వివరించారు సీఎం జగన్. 35 మిలియన్ టన్నుల కెపాసిటీతో స్టార్ట్ కాబోతోందన్నారు. ట్రాఫిక్ పెరిగే కొద్దీ 116 మిలియన్ టన్నుల కెపాసిటీ వరకూ విస్తరించుకునే అవకాశం కూడా ఉందని పేర్కొన్నారు. పోర్టుకు కనెక్టివిటీ ఇన్‌ఫ్రాను కూడా నిర్మిస్తున్నట్టు వివరించారు. 6.5 కిలోమీటర్ల దూరంలోని జాతీయ రహదారిని నిర్మిస్తున్నామన్నారు. 7.5 కిలోమీటర్ల గుడివాడ- మచిలీపట్నం రైలు మార్గాన్ని కనెక్టివిటీ చేస్తున్నట్టు తెలిపారు. బందరు కాల్వనీటిని పైపులైను ద్వారా తీసుకు వచ్చి.. అనుసంధానం చేస్తున్నామన్నారు. అత్యంత మెరుగైన రవాణా వ్యవస్థకు పోర్టు మంచి ఆధారంగా ఉంటుందని తెలిపారు. కృష్ణా జిల్లా చరిత్రను బందరు పోర్టు మారుస్తుందని అన్నారు సీఎం జగన్. ఈ పోర్టు వల్ల మన రాష్ట్రం మాత్రమే బాగుపడ్డం కాకుండా వ్యాపారాలు బాగుపడతాయన్నారు. మచిలీపట్నం పోర్టు వల్ల ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకి కూడా ఉపయోగమన్నారు. పోర్టు ఆధారిత పరిశ్రమల వల్ల ఉద్యోగాలు, ఉపాధి లభిస్తాయని వివరించారు. డిగ్రీలు పూర్తి చేసుకున్న పిల్లలకు ఇక్కడే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. పోర్టు నిర్మాణంలో గతంలో అనేక అడ్డంకులు వచ్చాయని వివరించారు. పోర్టు ఇక్కడ రాకూడదని చంద్రబాబు అనుకున్నారని ఆరోపించారు. 22 గ్రామాలు తీసుకోవాలని, 33వేల ఎకరాలు తీసుకోవాలని నోటిఫై చేసి రైతులు భూములను అమ్ముకునే స్వేచ్ఛలేకుండా చేశారన్నారు. దీనివల్ల పోర్టు అడగరని చంద్రబాబు ఇలా చేశారన్నారు. ఇక్కడ ప్రజలు బాగుపడకపోతే.. అందరూ అమరావతిలో తాను బినామీగా పెట్టుకున్న భూములను విపరీతంగా అమ్ముకోవచ్చని ద్రోహం చేశారని విమర్శించారు. పోర్టుకు సంబంధించిన రోడ్డు, రైలు మార్గాలకు కేవలం 250 ఎకరాలు మాత్రమే తీసుకున్నామని తెలిపారు. ప్రతి రైతు ముఖంలో చిరునవ్వులు చూడాలంటూ నానికి చెప్పానన్నారు సీఎం. రైతులందరి సంతోషం మధ్య ఆ భూములు తీసుకుని మంచి పోర్టు నిర్మాణాన్ని ప్రారంభించామని సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూముల్లో 4వేల ఎకరాల్లో పోర్టు ఆధారిత పరిశ్రమలు వచ్చేట్టుగా కార్యాచరణ రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు. 24 నెలల్లోనే ఈ ప్రాంత రూపురేఖలు మారుతాయన్నారు. పెద్ద పెద్ద ఓడలు కనిపిస్తాయన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక మచిలీపట్నం రూపురేఖలు మారుతున్నాయన్నారు. గతంలో బందరు ముఖ్యపట్టణమైనా కలెక్టరుతోపాటు ఏ ఒక్క అధికారీ ఇక్కడ ఉండేవారు కాదని ఇప్పుడు ఏకంగా జిల్లా యంత్రాంగమే ఇక్కడ ఉంటోందన్నారు సీఎం జగన్. జిల్లాల విభజనతోనే ఇది సాధ్యమైందన్నారు. మరో మూడు నెలల్లో బందరు మెడికల్ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభం అవుతున్నాయని ప్రకటించారు. అవనిగడ్డ, పెడన, పామర్రు, కైకలూరు ప్రాంతాల ప్రజలకు మంచి వైద్య సేవలు అందుతాయని అభిప్రాయపడ్డారు. ఏ సమయంలోనైనా మత్స్యసంపదను ఒడ్డుకు తెచ్చుకునేందుకు ఇక్కడే మరో రూ.420 కోట్లతో ఫిషింగ్ హార్బర్ పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు జగన్. 60 శాతం పనులు ఇప్పటికే పూర్తయ్యాయని... 4 నెలల్లో ఇదికూడా అందుబాటులోకి వస్తోందన్నారు. ఇమిటేషన్ జ్యులరీ తయారీకి మద్దతుగా పాదయాత్రలో ఇచ్చిన హామీకి తగ్గట్టుగా రూ.7.60 యూనిట్ ధరను రూ.3.75లకు తగ్గించామని తెలిపారు. దాదాపు 45వేల మందికి బతుకుతున్న ఈ పరిశ్రమకు మంచిచేశామన్నారు. ఈ జిల్లా ముఖ్యపట్టణంగా ఎదగడమే కాకుండా... భారీ స్థాయిలో వర్తకానికి, వాణిజ్యానికి పారిశ్రామిక అభివృద్ధికి మచిలీపట్నం కేరాఫ్ అడ్రస్‌గా మారబోతోందన్నారు. రాష్ట్రంలో పోర్టులకు సంబంధించి అనేక మార్పులు తీసుకొచ్చామన్నారు సీఎం జగన్. 320 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యాన్ని 2025-2026 నాటికి అదనంగామరో 110 మిలియన్ టన్నుల సామర్థ్యాన్ని జోడిస్తున్నామన్నారు. 75 సంవత్సరాలు స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ ఉన్న పోర్టులు నాలుగు పోర్టులు అయితే.. అక్షరాల రూ.16వేల కోట్లతో రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేటలో జోరుగా అడుగులు పడుతున్నాయన్నారు. కాకినాడ గేట్‌వే ప్రాజెక్టుకు అడుగులు ముందుకు పడ్డాయని తెలిపారు. ఒక్కో పోర్టులో ప్రత్యక్షంగా, పరోక్షంగా 25వేల ఉద్యోగాలు వస్తాయని వివరించారు. పోర్టు ఆధారిత పరిశ్రమల కారణంగా లక్షల్లో ఉద్యోగాలు చదువుకున్న పిల్లలకు వస్తాయన్నారు.

# మోడీకి ఫిజీ అత్యున్నత పురస్కారం

**న్యూఢిల్లీ:**

మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫిజీ అత్యున్నత పౌర పురస్కారం లభించింది.ప్రధాని మోదీ వహించిన ప్రపంచ నాయకత్వానికి గానూ 'ది కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజీ'తో సత్కరించారు.ప్రధాని మోదీ ఫిజీ దేశానికి చెందిన సితివేణి రబుకా నుంచి పతకాన్ని అందుకున్నారు. ఫిజియేతర వ్యక్తికి అరుదైన గౌరవంగా పిఎం మోదీని పౌర పురస్కారంతో సత్కరించారు.' ఫిజీ పౌర పురస్కారం మన ప్రధానికి దక్కడం భారతదేశానికి పెద్ద గౌరవం. మోదీ ప్రపంచ నాయకత్వానికి గుర్తింపుగా ఫిజియేతరులు కొద్దిమంది మాత్రమే ఈ గౌరవాన్ని అందుకున్నారు' అని ప్రధాన మంత్రి కార్యాలయం తెలిపింది. రెండు దేశాల మధ్య మైత్రిలో కీలక పాత్ర పోషించిన భారత ప్రజలకు, ఫిజీ-ఇండియన్ ప్రజలకు ప్రధాని మోదీ ఈ గౌరవాన్ని అంకితం చేశారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ట్విట్టర్‌లో తెలిపింది.పాపువా న్యూ గినియాలో ఫోరమ్ ఫర్ ఇండియా-పసిఫిక్ ఐలాండ్స్ కోఆపరేషన్ (ఎఫ్ఐపిఐసి) సమ్మిట్ సందర్భంగా ప్రధాని మోదీ రబుకాను కలిశారు.భారతదేశం, ఫిజీ దేశాల మధ్య సంబంధాలు రాబోయే సంవత్సరాల్లో మరింత పటిష్ఠం చేసేందుకు కలిసి పనిచేయడానికి మేం ఎదురుచూస్తున్నామని ప్రధాన మంత్రి అని మోదీ ట్వీట్ చేశారు.ప్రధాని మోదీకి గతంలో పలు దేశాలు అత్యున్నత పౌర పురస్కారాలు అందించాయి.

# నింగికెగసిన సాహిత్య కెరటం

(మొదటిపేజీ తరువాయి)

మేలుతరమైనవి. 'కడప ఊళ్ళ పేర్లు' అనే అంశంపై వారు పరిశోధన చేసి తర్వాతి పరిశోధకులకు ఆదర్శంగా నిలిచారు. విశాలాంధ్ర పబ్లిషిగ్ హౌస్ వారికోసం కొడవటిగంటి కుటుంబరావు గారి సాహిత్యాన్ని వస్తు పరంగా వింగడించి, అద్భుతమైన సంపాదకీయాలు రాశారు. సార్వత్రిక విశ్వవిద్యాలయంలో తెలుగు పాఠ్య ప్రణాళికలో ఒక వినూత్న ఒరవడిని తీసుకుని వచ్చారు. ఆయన గొప్ప భాషావేత్తగా రాయలసీమ సాహిత్య అభివృద్ధికి ఎనలేని సేవ చేశారు. అధ్యాపకులుగా ఎంతో మందికి పాఠాలతో పాటు జీవిత పాఠాలు నేర్పిన ఘనాపాఠి ఇక లేరన్న వార్తను జీర్ణించుకోలేక పోతున్నామని ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్ర విద్యాత్మక, కార్య నిర్వాహక సిబ్బంది పాల్గొన్నారు.

# 27 వరకు గడువు ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)

అనారోగ్యం, సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ విచారణలో ఉన్నందున 27వ తేదీ వరకు విచారణకు గడువు ఇవ్వాలని కోరారు. తన అమ్మ లక్ష్మి తీవ్ర అస్వస్థతకు గురై కర్నూలులోని విశ్వభారతి ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని తెలిపారు అవినాష్ రెడ్డి. ప్రస్తుతం ఆమెకు ఎమర్జెన్సీ వార్డులో చికిత్స అందిస్తున్నారని పేర్కొన్నారు. ఆమెకు బ్లడ్ ప్రెషర్‌తోపాటు హైపర్ టెన్షన్ ఇబ్బందులు ఉన్నట్టు లేఖలో పేర్కొన్నారు. తన నాన్ని భాస్కరరెడ్డి కూడా రిమాండ్ ఖైదీగా ఇదే కేసులో జైల్లో ఉన్నారని గుర్తు చేశారు. తల్లిదండ్రుల బాగోగుల చూసుకోవాల్సిన బాధ్యత తనపై ఉందని ఈ పరిస్థితిలో అమ్మను జాగ్రత్తగా చూసుకోవాలని వివరించారు. వైద్యులు చికిత్స చేస్తున్నప్పటికీ తన తల్లి కోలుకోవడం లేదని ఇప్పటికే ఓసారి గుండెపోటు కూడా వచ్చిందన్నారు అవినాష్. ప్రస్తుతం ఆమె పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నట్టు వైద్యులు చెబుతున్నారని లేఖలో వివరించారు. యాంజియోగ్రామ్ టెస్టు చేస్తే గుండెలో రెండు చోట్ల బ్లాక్‌లు ఉన్నట్టు గుర్తించారని తెలిపారు. ఆమెను మరికొన్ని రోజులు ఐసీయూలో చికిత్స అందిస్తారని వివరించారు. ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించామని ఆ పిటిషన్ మంగళవారం విచారణకు వచ్చే అవకాశం ఉందన్నారు అవినాష్ రెడ్డి. ఈ పరిస్థితుల దృష్ట్యా తనకు గడువు ఇవ్వాలని సీబీఐకి రిక్వస్ట్ పెట్టుకున్నారు. తాను 27 వ తేదీ వరకు గడువు కోవాలని కోరారు. పరిస్థితి 27 నుంచి తాను విచారణకు అందుబాటులోకి వస్తానని పేర్కొన్నారు. తన లేఖతోపాటు తల్లి ఆరోగ్యంపై వైద్యుల ఇచ్చిన రిపోర్టులను కూడా జతపరిచారు. ఉదయం కూడా ఆయన ఓ లేఖ రాశారు. తన తల్లి ఆరోగ్య పరిస్థితి వివరిస్తూ ఏడు రోజుల గడువు కోరారు. ఇప్పుడు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన విషయాన్ని జత చేస్తూ మరో లేఖ రాశారు. ఉదయం లక్ష్మి ఆరోగ్య పరిస్థితిపై ఉదయం వైద్యులు ఓ బులెటిన్ విడుదల చేశారు. ఆమెకు బీపీ తక్కువ ఉందని తెలిపారు. ఏం తినలేకపోతున్నారని... వాంతులు అవుతున్నాయని పేర్కొన్నారు. మెదడుకు, పొట్టకు అల్ట్రాసౌండ్ చేయాల్సి ఉందని వివరించారు. ఇంకొన్ని రోజులు చికిత్స చేయాల్సి ఉందని బులెటిన్‌లో తెలిపారు. కర్నూలులో ఉదయం నుంచే హైడ్రామా నడుస్తోంది. ఉదయాన్నే కర్నూలు చేరుకున్న సీబీఐ అధికారులు అవినాష్‌రెడ్డిని అరెస్టు చేయబోతున్నట్టు జిల్లా ఎస్పీకి సమాచారం ఇచ్చారు. దానికి తగిన సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. విషయం తెలుసుకున్న వైసీపీ కార్యకర్తలు విశ్వభారతి ఆసుపత్రికి చేరుకున్నారు. హాస్పిటల్ ఎదుట బైఠాయించారు అవినాష్ రెడ్డి అనుచరులు. హాస్పిటల్ ముందే పెద్ద ఎత్తున బైఠాయించి బయటవారు రాకుండా అడ్డుకుంటున్నారు. సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డి దగ్గరకు చేరుకొని అరెస్టు చేస్తారా లేక అవినాష్ రెడ్డిని ఎస్పీ ఆఫీసుకు పిలిపించి విచారణ చేపడతారా అనే అంశంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

**సుప్రీం కోర్టులో అవినాష్ రెడ్డికి నిరాశ.**

వైఎస్ వివేకా హత్య కేసులో ఎంపీ అవినాష్ రెడ్డికి సుప్రీంకోర్టులో చెక్కెదురైంది. అవినాష్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను స్వీకరించేందుకు నిరాకరించింది సుప్రీం ధర్మాసనం. బెయిల్ పిటిషన్‌ను విచారించలేమని వెకేషన్ బెంచ్ తేల్చి చెప్పింది. ఇదిలాఉంటే.. ఇదివరకే ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన అవినాష్.. తాజాగా మరో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే వేసిన పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోవాలని పిటిషన్ దాఖలు చేశారు. అవినాష్ తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టులో మెన్షన్ చేశారు. దీనిని పరిశీలించిన ధర్మాసనం.. బెయిల్ పిటిషన్‌ను ఇప్పుడు విచారించలేమని తేల్చి చెప్పింది

# దేశంలో మరెక్కడా లేనంతగా టీటీడీ హిందూ ధర్మ ప్రచారం

**తిరుపతి :**

దేశంలో మరెక్కడా లేని విధంగా టీటీడీ గిరిజన, ఎస్సీ, మత్స్య కార, బిసి గ్రామాల్లో పెద్ద ఎత్తున హిందూ ధర్మ ప్రచారం నిర్వహిస్తోందని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. రంపచోడవరంలో రూ 2 కోట్లతో కల్యాణ మండపం నిర్మించి గిరిజనులకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. రంపచోడవరంలో టీటీడీ నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమం సోమవారం జరిగింది. చైర్మన్ సుబ్బారెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ భక్తులతోను, మీడియాతోను మాట్లాడారు. మన్యం వీరుడు,స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ భక్తుడు శ్రీ అల్లూరి సీతా రామరాజు నడయాడిన ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులకు శ్రీ వేంకటేశ్వర స్వామివారిని మరింత దగ్గర చేసి వారికి స్వామి అశీస్సులు అందేలా చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశం మేరకు రంపచోడవరంలో రూ.7.50 కోట్లతో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయం నిర్మించామన్నారు. మరో రూ . 50లక్షలతో ఇతర అభివృద్ధి పనులు కలుపుకుని మొత్తం రూ 10 కోట్లు ఖర్చు చేస్తున్నామని ఆయన తెలిపారు . మహాసంప్రోక్షణ అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రంపచోడవరంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కూడా ఇక్కడకి వచ్చి స్వామివారిని దర్శించుకోవడానికి వీలుగా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు.ఇటీవల సీతంపేటలో రూ.10 కోట్లతో అన్ని సదుపాయాలతో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయం, కల్యాణ మండపం నిర్మించడం జరిగిందన్నారు.జీవితంలో ఒక్కసారి కూడా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకోలేని గిరిజనులకు రవాణా, వసతి, ఆహారం ఉచితంగా కల్పించి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ద్వార దర్శనం ఉచితంగా చేయిస్తున్నామని చైర్మన్ వివరించారు.గిరిజన, ఎస్సీ, బిసి గ్రామాల్లో సుమారు 2500 ఆలయాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతాల్లో నుంచి స్వామివారి మీద అచంచలమైన భక్తి విశ్వాసాలతో వేలాది మంది శ్రీవారి సేవకులుగా తిరుమలకు విచ్చేసి తోటి భక్తులకు సేవ చేయడం అభినందించదగ్గ విషయని అభినందించారు . రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాల నుండి మరింతమంది శ్రీవారి సేవకులుగా భక్తులకు సేవలు అందించేందుకు సిద్ధం కావాలని కోరారు. ఎంపి మార్గాని భరత్, ఎమ్మెల్యే ధనలక్ష్మి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు. రంపచోడవరం ఐటీడీఏ ఏపీవో జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు.జడ్పీటిసి సభ్యులు పండ వెంకటలక్ష్మి. బేబీ రత్నం. వైస్ ఎంపీపీలు కే బాలకృష్ణ. పండ కుమారి. కారుకోడు పోచమ్మ. ఉలవల లక్ష్మి. తాసిల్దార్ పి వెంకటేశ్వరరావు. ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నటుడు శరత్‌బాబు కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)

కన్నుమూశారు. కిడ్నీస్ ఫెయిల్యూర్, బ్లడ్ ఇన్ఫెక్షన్ తో కొన్ని నెలలుగా చెన్నైలోనే ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. వైద్యుల సూచనతో కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రికి మార్చారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణలో వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తూ వచ్చారు. అయినా ఆయన కోలుకోలేకపోయారు. సుమారు నెల రోజుల పాటు మృత్యువుతో పోరాడిన ఆయన సోమవారం మధ్యాహ్నం కన్నుమూశారు. శరత్ బాబు మృతి పట్ల సినీ ప్రముఖులు తీవ్ర దిగ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

## సీడీఈడబ్ల్యూ కేంద్రం ప్రారంభం

**రంగారెడ్డి**

అల్వాల్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన (అఆఇచి) సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ కౌన్సిలింగ్ కేంద్రాన్ని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో ముఖ్య ప్రాధాన్యత మహిళలకు పెద్దపీట వేయడంతో రాష్ట్రవ్యాప్తంగా ఏడు కౌన్సిలింగ్ కేంద్రాలను నిర్వహించడం జరిగింది అలాగే మహిళల ఇబ్బందులు మరియు ఫైనాన్షియల్ ఇబ్బందులు గాని అన్ని సర్దుకుపోయే విధంగా కౌన్సిలింగ్ కేంద్రాలలో కౌన్సిలర్లు సెషన్స్ వారీగా పిలిపించి మరీ భార్య భర్తల కౌన్సిలింగ్ చేసి వారి జీవితంలో వెలుగునిచ్చే విధంగా మా కౌన్సిలర్లు పని చేస్తున్నారని ఆయన తెలిపారుఅదేవిధంగా పోలీస్ స్టేషన్ సమస్యలు ప్రతి కానిస్టేబుల్ ని అడిగి తెలుసుకుని ఎటువంటి సమస్యలు ఉన్న ఇబ్బందులు ఉన్న నేరుగా నాకు చెప్పవచ్చని అడిగి తెలుసుకున్నారు.

# జీ20 సదస్సుకి చైనా దూరం

**శ్రీనగర్**



జమ్ముకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో కీలకమైన ఉ-20 సదస్సు జరుగుతోంది. ఉ-20 దేశాలకు చెందిన 60 మంది ప్రతినిధులు శ్రీనగర్‌కు చేరుకుంటున్నారు. సమావేశం నిర్వహిస్తున్నారు. జమ్ముకశ్మీర్‌కి సంబంధించి ఆర్టికల్ 370 రద్దు చేసిన తరవాత ఇక్కడ అంతర్జాతీయ సదస్సు జరగడం ఇదే తొలిసారి. అందుకే...భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా పెట్టారు. వద్ద ఈ సదస్సు ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఉ-20 చీఫ్ కోఆర్డినేటర్ హర్షవర్ధన్ షింగా కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఉ-20 సదస్సుకి అధ్యక్షత వహించేందుకు సిద్ధంగా ఉందని, ఇప్పటికే దేశవ్యాప్తంగా 118 సమావేశాలు నిర్వహించామని స్పష్టం చేశారు. శ్రీనగర్‌లో నిర్వహిస్తున్న టూరిజం మీటింగ్‌కి గతంలో కన్నా ఎక్కువ మంది ప్రతినిధులు వచ్చారని చెప్పారు. సింగపూర్ నుంచి ఎక్కువ మంది వచ్చినట్టు తెలిపారు. వీరిలో కొందరు ప్రత్యేక అతిథులు కూడా ఉన్నారని వివరించారు. అయితే...అటు చైనా మాత్రం ఈ మీటింగ్‌పై వ్యతిరేకత వ్యక్తం చేసింది. ఇక సౌదీ అరేబియా ఈ ఈవెంట్‌కి రిజిస్టర్ చేసుకోలేదు. టర్కీ కూడా ఈ సమావేశానికి దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. చైనా ఎందుకు వ్యతిరేకిస్తోందో...ఆ దేశ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. "వివాదాస్పద ప్రాంతాల్లో ఇలాంటి సమావేశాలు నిర్వహించినప్పుడు చైనా వాటికి హాజరుకాదు" అని తేల్చి చెప్పారు. అయితే..భారత్ మాత్రం ఇందుకు గట్టి కౌంటర్ ఇచ్చింది. తమ భూభాగంలో సమావేశాలు నిర్వహించుకునే హక్కు తమకు ఉంటుందని స్పష్టం చేసింది. చైనాతో వివాదాలు సద్దుమణిగి శాంతియుత వాతావరణం నెలకొనాలంటే..సరిహద్దు నిబంధనలకు కట్టుబడి ఉండాలని వెల్లడించింది. ఈ సదస్సుకి ఎలాంటి అంతరాయం కలగకుండా సెక్యూరిటీ టైట్ చేశారు. మెరైన్ కమాండోలతో పాటు నేషనల్ సెక్యూరిటీ గార్డ్‌లు కూడా పెద్ద ఎత్తున మొహరించారు. యాంటీ డ్రోన్ యూనిట్స్‌ని యాక్టివేట్ చేశారు. సున్నితమైన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున భద్రతా బలగాలు పహారా కాస్తున్నాయి. ఆర్మీతో పాటు బీఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, జమ్ముకశ్మీర్ పోలీసులు అన్ని చోట్లా నిఘా పెడుతున్నారు. ట్రాఫిక్ పైనా ఆంక్షలు విధించారు.


# లక్ష్యం నెరవేరింది

(మొదటిపేజీ తరువాయి)

జోక్యం చేసుకోదన్నారు. ఇతర ఏజెన్సీల ప్రమేయంతో ఆర్బీఐకి సంబంధం లేదని స్పష్టంచేశారు. సెప్టెంబర్ 30లోపు అన్ని నోట్లు వెనక్కి వస్తాయని ఆశిస్తున్నామని.. ఒకవేళ రాకపోతే ఏం చెయ్యాలనేది అప్పుడు ఆలోచన చేస్తామని శక్తికాంత దాస్ వెల్లడించారు. రూ.2,000 నోట్ల మార్పిడికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే బ్యాంకులకు సూచించామని శక్తికాంత దాస్ చెప్పారు. ఖీఃఎ క్లీన్ నోట్ పాలసీలో భాగంగా రూ. 2,000 నోటును చెలామణి నుంచి ఉపసంహరించుకున్నామని.. రూ. 2,000 నోట్లను మార్చుకోవడంలో లేదా డిపాజిట్ చేయడంలో ప్రజలు ఎదుర్కొనే అన్ని ఇబ్బందులకు తాము సున్నితంగా వ్యవహరిస్తామన్నారు. విదేశాలలో ఉన్న భారతీయులతో సహా ప్రతి ఒక్కరికీ హామీ ఇస్తున్నాని ప్రకటించారు. భారత కరెన్సీ నిర్వహణ వ్యవస్థ చాలా పటిష్టంగా ఉందని, రూ.2000 నోట్ల ఉపసంహరణ ప్రభావం ఆర్థిక వ్యవస్థపై తక్కువగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.సెంట్రల్ బ్యాంక్ వద్ద ఇప్పటికే ముద్రించిన నోట్లు తగిన పరిమాణంలో అందుబాటులో ఉన్నాయని, ఇంతకుముందు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం రూ. రెండు వేల నోట్లను మార్చుకోవచ్చని శక్తికాంతదాస్ పేర్కొన్నారు.

# ఇద్దరూ... ఇద్దరే





**విజయవాడ :**

వైసీపీ నుంచి క్యూ కట్టేందుకు ఎమ్మెల్యేలు సిద్ధమవుతున్నారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. అందులో నిజమెంత? నవ్వుకుని వదిలేసేవారు కొందరైతే.. జాకీలు పెట్టి టీడీపీని లేపడానికి విశ్వయత్నాలు చేస్తున్నారని ఎద్దేవా చేసేవారు మరికొందరు. ఎందుకంటే.. ఇప్పుడు ఏపీలో చంద్రబాబు, జగన్ ఇద్దరే నాయకులు. పవన్ కల్యాణ్ ఉన్నా అతనిని లీడర్‌గా ఎవ్వరూ చూడటం లేదు. పార్టీ పెట్టి పదేళ్లయినా ఒక్కరంటే ఒక్క బలమైన నేత కూడా ఆ పార్టీలో చేరతానని ముందుకు రాలేదు. అలయన్స్ ఉందని నెలలు నుంచి చెబుతున్నా ఎవరూ ఆ పార్టీలోకి వెళ్లే ధైర్యం మాత్రం చేయడం లేదు. ఇక చంద్రబాబు, జగన్ మాత్రం అసలు సిసలైన నాయకులు. ఒకరు ఏడు పదుల వయసులోనూ శ్రమిస్తూ ప్రజలను ఆకట్టుకునేందుకు చేస్తున్న చంద్రబాబు ప్రయత్నాన్ని ఖచ్చితంగా ఎవరైనా అభినందించాల్సిందే. ఇప్పటికే అన్ని జిల్లాలను చుట్టివచ్చిన సీబీఎన్ ఎండనక, వాననక రాష్ట్రంలో పర్యటిస్తూ ప్రజా సమస్యలపై స్పందిస్తూనే ఉన్నారు. అలుపెరగకుండా ఆయన తిరగడం చూస్తే ఏ రాజకీయ పార్టీ అధినేతకైనా అసూయ పుట్టక మానదు. చంద్రబాబు ఇప్పటికీ మానసికంగా ధృఢంగా ఉన్నారు. ఏడాది క్రితం ఏమీ లేని పార్టీని ఇప్పుడు ఎలా తెచ్చారో చూసుకుంటే చాలు. ఆయన ఎంతటి సమర్థుడో వేరే చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికీ పార్టీలోనూ, మిత్రపక్షాలుగా వ్యవహరించే వారు కూడా చంద్రబాబు నాయకత్వంపైనే నమ్మకం ఉందంటే అంతకు మించి ఆయనకు మరి ఏ విధమైనా రివార్డులు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇక ముఖ్యమంత్రి జగన్ కూడా దాదాపు అంతే. కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చిన నేత. జగన్ వల్లనే వైసీపీ ఉంది. వైసీపీ అంటేనే జగన్. ఒక్క జగన్ వల్లనే పార్టీ అధికారంలోకి వచ్చిందనేది కాదనలేని వాస్తవం. తనకు ఎదురైన కష్టాలను ఓర్చి, భయపడకుండా, బెదిరిపోకుండా శ్రమించి అధికారంలోకి తీసుకు వచ్చారు. ఇప్పుడు తాడేపల్లి క్యాంప్ కార్యాలయానికే పరిమితం కావచ్చు. ముఖ్యమంత్రిగా జనంలో తిరగలేకపోవచ్చు. కానీ కొన్ని వర్గాల ఓటు బ్యాంకును నాలుగేళ్ల నుంచి సాలిడ్‌గా సొంతం చేసుకున్న నేతగా చూడాలి. పార్టీకి పటిష్టమైన ఓట్లను సమకూర్చడంలో జగన్ ది ఒకస్టయిల్. చంద్రబాబుది మరొక స్టయిల్. అయితే జగన్ ను కాదని ఎవరూ వచ్చే పరిస్థితి ఉండదు. ఎందుకంటే టీడీపీలోకి వెళ్లే వైసీపీ ఎమ్మెల్యేలకు ఇక రాజకీయ భవిష్యత్ ఉండదని తెలుసు. చంద్రబాబు 2014లో అధకారంలోకి వచ్చిన తర్వాత 23 మందిని తన పార్టీలోకి తీసుకున్నారు. వారిలో అత్యధిక శాతం మందికి 2019 ఎన్నికల్లో టిక్కెట్ కూడా ఇవ్వలేదు. ఇక చంద్రబాబు వారి ముఖం చూసేందుకు కూడా ఇష్టపడటం లేదు. జగన్ మాత్రం తనను నమ్మి వచ్చిన వారికి ఏదో ఒక పదవి కట్టబెడుతూ వెళుతున్నారు. రాజకీయాల్లో అది ముఖ్యం. తాము స్వల్ప కాలిక ప్రయోజనాల కోసం పార్టీ మారితే దీర్ఘకాలంలో నష్టం జరిగే అవకాశముంటుందని అంచనా వేస్తారు. పైగా తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు, లోకేష్ ఇద్దరిని మెప్పించాల్సి ఉంటుంది. కానీ వైసీపీలో అలా కాదు. జగన్ నచ్చాడంటే అంతే. ఎమ్మెల్యే సీటు దక్కకపోయినా ఎమ్మెల్సీ అయినా కావచ్చు. కాకుంటే ఏదో ఒక నామినేటెడ్ పదవి అయినా భవిష్యత్‌లో గ్యారంటీ. అందుకే గ్యారంటీ ఉన్న చోటు వదిలి ఏమాత్రం భద్రతలేని చోటకు వెళతారంటే ఎవరూ నమ్మరన్నది రాజకీయ విశ్లేషకుల సయితం అభిప్రాయాలను సోషల్ మీడియాలో వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో ఇప్పటి వరకూ చేరికలు లేవు. మొన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో నలుగురు ఎమ్మెల్యేలు ఎందుకు క్రాస్ ఓటింగ్ చేశారని ప్రశ్నించవచ్చు. అందుకు రహస్య ఓటింగ్ ఒక కారణమై ఇద్దరు. మరో ఇద్దరు ఆల్రెడీ తమను దూరం పెట్టడంతో మరో ఇద్దరూ క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారనడం వాస్తవం. జగన్ ఎవరికి సీటు ఇచ్చినా.. ఇవ్వకపోయినా... నమ్మకంగా ఉండటమే బెటర్ అనుకునే వాళ్లే అధిక సంఖ్యలో ఉన్నారనడం వాస్తవం.

# సింహపురిలో బాబాయ్- అబ్బాయ్

**నెల్లూరు:**

నెల్లూరు వైసీపీలో అబ్బాయ్-బాబాయ్ ఫైట్ నెక్ట్స్ లెవల్‌కి వెళ్లింది. మొన్నటివరకు డైలాగ్స్, కేసులు, స్ట్రీట్ ఫైట్స్ వరకే పరిమితమైన గొడవలు.. ఇప్పుడు ఏకంగా ఎటాక్స్ వరకూ వచ్చాయ్. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ అనుచరుడు హాజీపై హత్యాయత్నం జరిగింది. కత్తులతో విచక్షణారహితంగా పొడవడంతో హాజీకి తీవ్ర గాయాలయ్యాయ్. ఈ ఇన్సిడెంట్ నెల్లూరు వైసీపీలోనే కాదు, నగరంలోనూ కలకలం రేపింది. ఉద్రిక్తతతో పాటు లా అండ్ ఆర్డర్ సమస్య కూడా ఏర్పడింది. మాజీ మంత్రి అనిల్‌యాదవే.. ఈ దాడి చేయించారనేది రూప్‌కుమార్ వర్గం ఆరోపణ. ఆస్పత్రిలో హాజీని పరామర్శించిన డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్.. ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ టార్గెట్‌గా హాట్ కామెంట్స్ చేశారు. మమ్మల్ని టచ్ చేయొద్దంటూ స్ట్రెయిట్ వార్నింగ్ ఇచ్చారు. మరోసారి తమ జోలికొస్తే.. తాము చేసే రివర్స్ ఎటాక్‌ను తట్టుకోలేరంటూ హెచ్చరించారు రూప్‌కుమార్. బాబాయ్ రూప్‌కుమార్ కామెంట్స్‌కి అంతే స్ట్రాంగ్‌గా కౌంటర్ ఇచ్చారు అబ్బాయ్ అనిల్‌కుమార్. మిమ్మల్ని ఎవడు కొట్టినా.. అది నా పనేనా అంటూ నిప్పులు చెరిగారు. తప్పుడు ఆరోపణలు చేస్తే బట్టలూడదీసి నిలువునా చీరేస్తా అంటూ ఘాటుగానే వార్నింగ్ ఇచ్చారు అనిల్. అసలు, రూప్‌కుమార్ ఏమన్నారు.

# నల్లారి సైలెంట్..ఎందుకో

**తిరుపతి:**

తెలుగు రాజకీయాలు హీటెక్కుతున్నాయి. ఎన్నికల ఏడాది కావడంతో పార్టీల మధ్య వ్యూహరచనలు పదునెక్కుతున్నాయి. ఈ క్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఆఖరి ముఖ్యమంత్రిగా పని చేసిన కిరణ్ కుమార్ రెడ్డి మౌనం మరోసారి చర్చగా మారింది. ఇటీవలే బీజేపీలో చేరిన ఆయన అనంతరం గతంలో మాదిరిగానే మౌనం వహించడం హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణ ఉద్యమ సమయంలో సమైక్య రాగం వినిపించిన ఆయన కాంగ్రెస్‌ను వీడి సొంతగా పార్టీని స్థాపించారు.అనంతరం తిరిగి కాంగ్రెస్ గూటికే తిరిగి వచ్చినా అక్కడి నుంచి బయటకు వచ్చి సరిగ్గా కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో బీజేపీలో చేరిన నల్లారి ఎలాంటి పాత్ర పోషించ బోతున్నారనేది చర్చ జోరుగా జరిగింది. రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన కిరణ్ కుమార్ రెడ్డి సేవలను బీజేపీ అధిష్టానం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉపయోగించుకోబోతోందనే టాక్ వినిపించింది. కర్ణాటక ఎన్నికల్లో ఆయన సేవలు ఉంటాయనే ఊహాగానాలు వినిపించాయి. కానీ బీజేపీలో చేరిన సందర్భంగా కాంగ్రెస్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన నల్లారి.. ఆ తర్వాత సైలెంట్ అయిపోయారు.కిరణ్ కుమార్ రెడ్డి సరిగ్గా కర్ణాటక ఎన్నికలకు ముందు కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో ఆయనకు పార్టీలో సౌత్ ఇండియా లెవెల్‌లో కీలక బాధ్యతలు అప్పగిస్తారనే చర్చ జరిగింది. కర్ణాటక ఎన్నికలు పూర్తవడం, అక్కడ కాంగ్రెస్ గ్రాండ్ విక్టరీ సాధించడం జరిగిపోయాయి. అయితే రాజకీయంగా ఇంతటి పరిణామాలు చోటు చేసుకుంటున్నా ఆయన మాత్రం ఎక్కడా మీడియాలో కనిపించకపోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది. తెలుగు రాజకీయాలపై మంచి అవగాహన ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి గతంలో మాదిరిగానే బీజేపీలో చేరిన తర్వాత కూడా మౌనం వహించడం ఏంటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# రాధ హత్యపై అనుమానాలు ఎన్నో

**ఒంగోలు:**

ప్రకాశం జిల్లాలో సంచలనం సృష్టించిన రాధ అనే వివాహిత హత్య కేసు ఊహించని మలుపు తిరిగింది. ఈ హత్యకు సంబంధం ఉందని రాధ స్నేహితుడు కాశిరెడ్డికోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే అదే సమయంలో రాధ భర్త మోహన్ రెడ్డిపై కూడా పోలీసులకు అనుమానం పెరిగింది. అందుకే ఆయన్ను కూడా పోలీస్ స్టేషన్ కి తరలించి విచారణ చేపట్టారు. కూపీ లాగుతున్నారు. భార్య పుట్టింటికి రాగా, భర్త ఆమెతో రాలేదు. కనీసం ఆమె బాకీ వసూలు చేసుకోడానికి వెళ్లినా కూడా వెంట భర్త లేడు. ఇక అన్నిటికంటే పెద్ద అనుమానం కోటిన్నర రూపాయల ఇన్సూరెన్స్ తో మొదలైంది. ఇటీవలే రాధ పేరుమీద భర్త మోహన్ రెడ్డి కోటిన్నర రూపాయల ఇన్సూరెన్స్ చేయించారు. ఆ విషయం బయటపడటంతో ఆయనమీదకు అనుమానం మళ్లింది. ఆ విషయాన్ని రూఢీ చేసుకునేందుకు తెలంగాణ నుంచి భర్త మోహన్ రెడ్డిని పోలీసులు పిలిపించారు, విచారణ మొదలు పెట్టారు. స్నేహితుడు కాశిరెడ్డికి.. రాధ, మోహన్ రెడ్డి దంపతులు రూ.80 లక్షలు అప్పు ఇచ్చారు. అయితే కాశిరెడ్డి తిరిగి డబ్బు ఇవ్వకపోవడంతో భార్యాభర్తల మధ్య విభేదాలు వచ్చాయి. అవి గొడవలకు దారితీసినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ఇద్దరూ విడిపోయేదాకా వ్యవహారం వెళ్లిందని అంటున్నారు. అదే సమయంలో భర్త కోటిన్నర రూపాయల ఇన్సూరెన్స్ తీసుకోవడం కూడా అనుమానాలకు తావిస్తోంది. పక్కా ప్లాన్ ప్రకారమే రాధ హత్య జరిగిందనే అనుమానాలు బలపడుతున్నాయి. ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలంలో జిల్లెల్లపాడులో ఈ నెల 17వ తేదీ రాత్రి రాధ హత్య జరిగింది. రాధను హత్య చేయడానికి ఆర్థిక కారణాలా? లేదంటే ఇతర అంశాలేమైనా ముడిపడి ఉన్నాయా?.. ఇలా అన్ని కోణాల్లోనూ పోలీసులు కూపీ లాగుతున్నారు. ఆమెను హత్య చేసిందెవరు? చేయించింది ఎవరు? అనేది తేలాల్సి ఉంది.రాధ హత్య జరిగిన రోజు ఆమెకు కాశిరెడ్డి నుంచి ఫోన్ కాల్ వచ్చిందని చెబుతున్నారు ఆమె కుటుంబ సభ్యులు. ఆ కాల్ తోనే ఆమె అతడిని కలిసేందుకు వెళ్లిందని అంటున్నారు. అయితే కుటుంబ సభ్యులెవరూ ఆమెతో తోడు ఎందుకు వెళ్లలేదనేది అసలు ప్రశ్న. పెద్ద మొత్తంలో బాకీ వసూలు చేసుకోడానికి రాధ వెళ్తున్న క్రమంలో, ఆర్థిక లావేదీవీల సమయంలో కనీసం కుటుంబ సభ్యులు తోడుగా ఎందుకు వెళ్లలేదనే అనుమానాలు మొదలవుతున్నాయి. అసలు రాధను అంత కిరాతకంగా హత్య చేయాల్సిన అవసరం ఏమొచ్చిందనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. రాధ హత్యతో ఒక్కసారిగా ప్రకాశం జిల్లా ఉలిక్కిపడింది. ఒక వివాహితను అత్యంత కిరాతకంగా హింసించి చంపేంత కసి స్నేహితుడికి ఉంటుందా, కేవలం అప్పు తీర్చలేకపోవడం వల్ల, అంత కసి పెంచుకుని అతడు చంపిస్తాడా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. మరోవైరు భర్త విషయంలో కూడా అనుమానాలు పెరుగుతున్నాయి. దీంతో పోలీసులు పక్కా ఇన్ఫర్మేషన్ సేకరిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులకోసం గాలిస్తున్నారు. మూడు రాష్ట్రాలకు టీమ్ లను పంపించి విచారణ చేపట్టారు.

## హత్య చేసింది మోహన్ రెడ్డే

ప్రకాశం జిల్లాలో తీవ్ర కలకలం రేపిన వివాహిత రాధ మర్డర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. గూగుల్ టేక్ అవుట్ ఆధారంగా హంతకుడిని పట్టేశారు పోలీసులు. వెలిగండ్ల మండలం జిల్లెల పాడులో జరిగిన రాధ హత్య కేసులో కీలక ఆధారాలు సేకరించారు పోలీసులు. భార్య రాధపై అనుమానంతో పక్కా ప్లాన్‌తో భర్త మోహన్ రెడ్డే హత్య చేసినట్లు అనుమానించారు పోలీసులు. ఆ దిశగా విచారించగా.. అసలు కథ బయటకొచ్చింది. విచారణలో హత్య జరిగిన సమయంలో తాను కనిగిరిలో లేనని, హైదరాబాద్‌లో ఉన్నట్లు భర్త మోహన్ రెడ్డి అబద్ధం చెప్పినట్లు గుర్తించారు. గూగుల్ టేక్ అవుట్ ద్వారా మోహన్ రెడ్డి కనిగిరిలోనే ఉన్నట్టు గుర్తించారు.దాని ఆధారంగా పోలీసులు తమదైన శైలిలో విచారించగా.. అసలు నిజం బయటపడింది. పోలీసుల విచారణలో ఈ హత్య చేసింది తాను ఒక్కడినే అని మోహన్ రెడ్డి ఒప్పుకున్నాడు. అయితే, మోహన్ రెడ్డితో పాటు మరికొంతమంది ఉన్నారన్న అనుమానంతో విచారణ వేగవంతం చేశారు పోలీసులు. రాధ భర్త మోహన్ రెడ్డిని అరెస్ట్ చేశారు పోలీసులు.వెలిగండ్ల మండలం జిల్లెల పాడులో రాధను హత్య చేసి యాక్సిడెంట్‌గా చిత్రీకరించేందుకు ప్రయత్నించారు. తొలుత రాధ స్నేహితుడు కాశిరెడ్డి ఆమెను హత్య చేశాడని పోలీసులు అనుమానించారు. అయితే, దర్యాప్తులో భర్త మోహన్ రెడ్డే ఆమెను హత్య చేసినట్టు నిర్ధారించారు. దాంతో మోహన్ రెడ్డిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ మలిక గార్గ్ వెల్లడించారు.

# చనిపోయినోళ్ల పెన్షన్లు నొక్కేసిన పంచాయతీ కార్యదర్శి

**వరంగల్:**

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం గున్నేపల్లిలోని పంచాయతీ కార్యదర్శి కక్కుర్తి బయటపడింది. ఏకంగా 30 మంది చనిపోయిన వాళ్ల పేర్ల మీద ఆసరా పెన్షన్లను యథేచ్ఛగా నొక్కేస్తూ జేబులో వేసుకుంటున్నట్టు బయటపడింది. గ్రామంలో పెన్షన్లు తీసుకునే 30 మంది చనిపోగా.. వాళ్లకు వచ్చే పెన్షన్ ఇంకా ఆగిపోలేదు. అయితే.. నెల నెలా వస్తున్న పెన్షన్‌ను తన వేలి ముద్రలు పెట్టి సైలెంటుగా నొక్కేస్తున్నట్టు తేలింది.ఎలాంటి ఆధారం లేని వృద్ధులకు, ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు చేయూతనిస్తూ.. సర్కారు ఆసరా పెన్షన్లు ఇస్తున్న విషయం తెలిసిందే. అయితే.. ఈ ఆసరా పెన్షన్లు బతికున్న వాళ్లకే ఇవ్వాలి కదా.. ఇక్కడో సారు మాత్రం చచ్చిపోయినవాళ్లకు కూడా ఇస్తున్నాడు. ఎంత గొప్ప మనసో కదా.. గొప్ప మనసా పాడా.. వాళ్ల పేరు మీద వచ్చిన పెన్షన్ డబ్బులను తానే సంతకం పెట్టి జేబులో వేసుకుంటున్నాడు. ఇలా ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 30 మంది చనిపోయిన వాళ్ల పేరు మీద పెన్షన్లను సైలెంటుగా నొక్కేశాడు. జనాలకు డౌటనుమానం రావటంతో.. అడ్డంగా దొరికిపోయాడు. ఈ ఘనకార్యం చేసింది.. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం గున్నేపల్లిలోని పంచాయతీ కార్యదర్శిఅయితే.. పంచాయతీ కార్యదర్శి కక్కుర్తిని కనిపెట్టిన గ్రామస్థులు.. పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. పంచాయతీ కార్యదర్శి వేలిముద్రలతో చనిపోయిన వాళ్ల పేరు మీద ఆసరా పింఛన్ సొమ్మును కాజేశారనీటూ ఆరోపించారు. గ్రామస్థుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ చేపట్టారు. గున్నేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి అప్సర్ పాషా గ్రామస్థులందరి ముందే బహిరంగ విచారణ నిర్వహించారు. మృతుల కుటుంబ సభ్యులను, పంచాయతీ కార్యదర్శిని విచారించి వివరాలు సేకరించారు.గ్రామంలో 2019 నవంబర్ నుంచి 2023 ఏప్రిల్ వరకు 30 మంది వృద్ధాప్య, దివ్యాంగ పింఛన్లు పొందే లబ్ధిదారులు వివిధ కారణాలతో మృతి చెందారు. పింఛన్ల జాబితా నుంచి మృతుల పేర్లను తొలగించకుండా పంచాయతీ కార్యదర్శి తన వేలిముద్రలతో డబ్బులు డ్రా చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ విచారణకు పింఛన్లు పంపిణీ చేసిన తపాలా శాఖ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ హాజరు కాకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.ఈ విచారణలో మృతి చెందిన 30 మంది పింఛన్లపై ఆరా తీయగా మృతి చెందిన 13 మంది పింఛన్లను రూ.2,86,176 వేలి ముద్రల ద్వారా డబ్బులు డ్రా చేసినట్లు తేలినీదని ఎంపీవో తెలిపారు. ఇద్దరు దివ్యాంగులు, మరో 15 మంది కి సంబందించిన వివరాలు పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ విచారణకు సంబందించిన నివేదికను చర్యల నిమిత్తం డీపీవోకు అందజేయ నున్నట్లు పేర్కొన్నారు.

# అమరావతిలో అడగడుగునా నిఘా

**విజయవాడ:**

ఎటు చూసినా పచ్చదనంతో అలరారుతుండే గ్రామాలన్నీ పోలీసు టికెట్లతో నిండిపోయాయి. జేసీబీలు, మట్టి తోలే ట్రక్కుల రద్దీ కనిపిస్తోంది. గ్రామీణుల కదలికలపై పోలీసు నిఘా ఉంది. ఎవరెటు పోతున్నారు.. గ్రామాల్లో కొత్త ముఖాలేమైనా ప్రత్యక్షమయ్యాయా అంటూ పోలీసులు ఆరా తీస్తున్నారు. ప్రభుత్వం చుట్టుపక్కల జిల్లాల్లోని పేదలకు రాజధాని గ్రామాల్లో నివేశన స్థలాలు ఇచ్చేందుకు పనులు చేపట్టింది. ప్రభుత్వ నిర్ణయాన్ని రాజధానికి భూములు ఇచ్చిన రైతులు సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. కర్ర విరగకుండా, పాము చావకుండా ఉండేట్లు ధర్మాసనం ఆదేశించింది. 'మా బతుకు అగమ్యగోచరమైంది.. ఈ ప్రభుత్వానికి మా ఉసురు తగలకపోదు..' అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత ప్రభుత్వ హయాంలో చేసుకున్న ఒప్పందం మేరకు అభివృద్ధి చేసిన భూములను ఇవ్వకుండానే ఆర్-5 జోన్ పేరుతో ఇతరులకు ఇళ్ల స్థలాలు కేటాయించడానికి అమరావతి రైతులు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. ప్రభుత్వమే ఇంత మోసం చేస్తుంటే ఎవరికి చెప్పుకోవాలంటూ నిలదీస్తున్నారు. జీవనాధారమైన భూములను రాజధాని కోసం త్యాగం చేస్తే ప్రతిఫలం ఇదా అంటూ ప్రశ్నిస్తున్నారు.ఎనిమిదేళ్ల క్రితం మేమిచ్చిన భూముల్లో నాలుగోవంతు అభివృద్ధి చేసి ప్లాట్లు ఇస్తామన్నారు. నాటి ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్ కూడా అంగీకరించారు. ఈయన ముఖ్యమంత్రి అయ్యాక మా ప్లాట్ల గురించి పట్టించుకోలేదు. అసలు రాజధాని ఇక్కడ కాదన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇంకో రెండేళ్లయితే కౌలు కూడా రాదు. మా బతుకేంటో అర్థం కావడం లేదు. ఊరు విడిచి పోవాల్సి వస్తుందేమో. ఎటుపోవాలో తెలీడం లేదు... అంటూ తుళ్లూరు మండలం దొండపాడు రైతు కన్నీళ్లు పెటుకున్నాడు. 'ఇది అన్యాయమని నిలదీస్తే పోలీసులతో కొట్టించారు. మహిళలని కూడా చూడకుండా...' అంటూ ఇక చెప్పలేక మొహం తిప్పుకున్నాడు .ఎకరానికి 40 క్వింటాళ్ల మిర్చి పండే భూములు మావి. ముందుగా అమ్ముకున్నోళ్లు బాగుపడ్డారు. బిడ్డల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని భూమిని తెగనమ్ముకోలేకపోయాం. నాడు అధికార ప్రతిపక్షాలు నమ్మబలికితేనే భూములు ఇచ్చాం. ఇప్పుడు మాకు కేటాయించిన భూమిని అభివృద్ధి చేయకుండా ఎక్కడ నుంచో కుటుంబాలను తీసుకొచ్చి ఇక్కడ ప్లాట్లు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. ఇది అన్యాయం కాదా? పేదలను ముందుపెట్టి పెద్దలు నొక్కేసే కార్యక్రమంలా ఉంది.. అంటూ దొండపాడు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆయాల ఎకరానికి పాతిక సెంట్లు చెప్పున ప్లాట్లు అభివృద్ధి చేసి ఇస్తామన్నారు. ఆ భూములన్నీ చిల్లచెట్లతో నిండిపోయాయి. వాటిని అభివృద్ధి చేసి ముందు మాకివ్వాలి కదా ! ప్రభుత్వమే ఇంతటి మోసానికి పాల్పడితే ఇంక ఎవరికి చెప్పుకోవాలి ?.. అంటూ అనంతవరం గ్రామానికి చెందిన రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.తాడికొండ నియోజకవర్గంలోని నెక్కల్లు, అనంతవరం, పిచ్చికల పాలెం, బోరుపాలెం గ్రామాల పరిధిలో సుమారు 268 ఎకరాల్లో లే అవుట్లు సిద్ధం చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలు పనులను అడ్డుకుంటారనే అనుమానంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున పోలీసు బలగాలను దించింది. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే ఆరా తీస్తున్నారు. లేఅవుట్లు సిద్ధం చేస్తున్న భూముల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రకాశం, నెల్లూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల నుంచి పోలీసులకు డ్యూటీ వేశారు. బుధవారం రైతులకు, ప్రభుత్వానికి మధ్య నడుస్తున్న కేసుపై సుప్రీం కోర్టు తీర్పు చెబుతున్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకూడదనే ప్రభుత్వం పోలీసు బలగాలను దించినట్లు ఓ పోలీసు అధికారి వెల్లడించారు.

# మంథని ప్రజలకు ఆహ్లాదం పంచేలా అభివృద్ధి పనులు

**మంథని**

పట్టణ ప్రజలకు ఆహ్లాదం పంచేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.మంథని సుందరీకరణలో బాగంగా పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన సోమవారం పరిశీలిస్తూ బుల్లెట్ బండిపై విస్తృత పర్యటన చేపట్టారు. మున్సిపల్ పరిధిలోని రావులచెరువుకట్ట, తమ్మిచెరువు కట్ట, బొక్కలవాగు కట్ట సుందరీకరణలో బాగంగా జరుగుతున్న సీసీ రోడ్డు, వాకింగ్ ట్రాక్, లైటింగ్ పనులతో పాటు రజకవాడ నుంచి రావులచెరువుకట్ట ప్రాంతంలోని శివకిరణ్ గార్డెన్ వరకు రహదారి నిర్మాణం కోసం ఆయన పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ జిల్లాలోనే మంథని మున్సిపాలిటిని అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పట్టణానికి చెందిన వారు ఎంతో మంది ఇతర ప్రాంతాల్లో ఉంటారని, అలాంటి వారు మంథనికి వస్తే మంచి ఆహ్లాదరకమైన వాతావరణం కల్పించాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నామన్నారు. మంథనిని మరో కోనసీమ తరహాలో అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతో ఉన్నామని, ఈ క్రమంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆయన వివరించారు. త్వరలోనే మంథని ముఖచిత్రంలోనే మార్పు కన్పిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్, కౌన్సిలర్లు వీకే రవి, కాయితి సమ్మయ్య, నాయకులు నక్క శంకర్, కొట్టే రమేష్, గుండా పాపారావు, వేముల సమ్మయ్య, ఎమ్మెస్ రెడ్డి, నీలం రమేష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## సీతమ్మ సాగర్ నిర్వాసితుల ధర్నా

**భద్రాద్రి**

సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కరకట్ట పనుల తో భూమి కోల్పోయి నిరాశ్రయులౌతున్న రైతులు ధర్నాకు దిగారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని కుదునూరు వద్ద రోడ్డు పై బైటాయించారు. కరకట్ట తో తమ భూములను కోల్పోతున్నందున పూర్తి నష్ట పరిహారం చెల్లించాకే రెండవ విడత భూసేకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. రోడ్డు పై రెండు గంటల పాటు బైటాయించారు. వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.వేసవి కాలం కావటం ఉక్కపోతతో గంటలపాటు వాహనాల్లోని ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. భద్రాచలం ఏజెన్సీ దుమ్ముగూడెం,చర్ల మండలం రైతులకు న్యాయం జరిగేంతవరకు ధర్నా, ర్యాలీ లు చేపడుతా మంటున్నారు.

## వివోఏల ధర్నా

**నల్గొండ**

నల్లగొండ జిల్లా పరిధిలోని ఐకెపి లో పనిచేస్తున్న వివోఏలు తమ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. కలెక్టరేట్ లోపలికి ఉద్యోగులు ఎవరు వెళ్లకుండా బైఠాయించారు. వారికి సిఐటియు నేతలు మద్దతు పలికి.. సంఘీభావం తెలిపారు. జిల్లా కలెక్టర్ సహా ఇతర ఉద్యోగులు వచ్చే సమయం కావడంతో పోలీసులు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు.

## పొంగులేటివి హరికథలు

**భద్రాద్రి కొత్తగూడెం**

ఆదివారం ఖమ్మంలో జరిగిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనంను ఉద్దేశించి పినపాక ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ రేగా కాంత రావు సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యానించారు. నువ్వు పోయే పార్టీకాని,పెట్టబోయే పార్టీ గాని బి.ఆర్.యస్ పార్టీ తెచ్చిన పథకాల కంటే ఒక్క పథకాన్ని గొప్పగా చూపిస్తా అని ప్రజల ముందు చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. కె సి.ఆర్ మీద ఛాలెంజ్ చేసిన వారు అందరూ కాల గర్భంలో కలిసిపోయారు.గది అంతే నీ కథ వినకముందే ప్రాంగణం కాళీ అయిందిఅంటే ని స్క్రిప్ట్ ముందే అర్థమైంది ప్రజలకు. హరికథావిని బయటకు వచ్చాక అంతాశూన్యం మీ మాటలు అంటే. హరికథ వినేటప్పుడు వినసొంపుగానే ఉంటుంది కానివాస్తవాలు అలా ఉండవు నిప్పులా ఉంటుందని అన్నారు. పగటి కలలు బందు చేసి అధికారం ఇచ్చినప్పుడు జిల్లాకు ఏమిచేసింవ్రో ప్రజకు చెప్పే ధైర్యం లేక పిచ్చి ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు.పదిమందిని ఓడించటానికి తోక పార్టీ లన్ని కట్టకట్టుకొని వచ్చిన గెలిసేది గులాబి సైన్యమే అంటూ కామెంట్స్ చేశారు.

## సహాయ రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**మంథని**



సహాయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి శాఖ సహకారంతో మంథని ప్రభుత్వ హాస్పిటల్ లో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మంథని బ్లడ్ బ్యాంక్ లో రక్త నిల్వలు లేని సందర్భంలో ఈ శిబిరం ఎంతో ఉపయోగపడుతుంది అని ట్రస్ట్ సభ్యులు అన్నారు. ఈ రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సహాయ ట్రస్ట్ చైర్మన్ మేడగొని వెంకటేష్, వైస్ చైర్మన్ బొడ్డు సతీష్, కార్యదర్శి బుద్ధర్తి సతీష్ కుమార్, సభ్యులు ఐతు దేవిడ్, నార్ల విజయ భాస్కర్, కడియాల వేణు, రాజేందర్, డాక్టర్ అక్షయ్ కుమార్ పాల్గొన్నారు.

## అయూష్ క్లినిక్ లో అగ్ని ప్రమాదం

**అన్నమయ్య**

అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట పట్టణం మెయిన్ రోడ్డు లో అర్థరాత్రి ఎస్వీ ఆయుష్ క్లినిక్ లో షార్ట్ సర్క్యూట్ తో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దట్టమైన పొగలు రావడంతో చుట్టుప్రక్కల ఇళ్ళ నుంచి స్థానికులు పరుగులు తీసారు. ఫైర్ సిబ్బంది కి సమాచారం అందించడంతో వరు దాదాపు 3 గంటల పాటు శ్రమించి మంటలను అదుపు చేసారు. ఘటనలో మొత్తం ఫర్నిచర్ ,మందులు పూర్తిగా దగ్ధమయ్యాయి. 10 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని షాపు యజమాని తెలిపాడు.

## రంగా ఆశయాలను కొనసాగించాలి

**దర్శి**

పేద ప్రజలకు అండగా నిలిచిన వంగవీటి రంగా ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని వంగవీటి రాధ కోరారు.వంగవీటి మోహన్ రంగా విగ్రహాన్ని అవిష్కరించడానికి దర్శి మండలం మారెడ్డిపల్లి గ్రామానికి వంగవీటి రాధ విచ్చేశారు. ఈ కార్యక్రమానికి వంగవీటి అభిమానులు మరియు కాపు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడుతూ వంగవీటి రంగా ఒక కులానికే నాయకుడు కాదని ప్రతి ఒక్కరికి నాయకుడు అని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఏంతో కృషి చేశారని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళని కోరారు.ఆయన ఇప్పటికి ప్రతి పేదవాని గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని మనం అందరం కలిసి కట్టుగా పనిచేసి ప్రజలు మన్నలను పొంది రంగా ఆశయాలను కొనసాగించాలని కోరారు.

# టెక్కలిలో పోటా పోటీ...

**శ్రీకాకుళం:**

ద్దరూ ఇద్దరే.. నోటి దురుసు వారికున్న నైజం. ఇద్దరినీ స్థానిక నాయకత్వం వ్యతిరేకిస్తుంది. అయినా సరే పార్టీ అధినాయకత్వాలు మాత్రం ఇద్దరికీ టిక్కెట్ ఖరారు చేసింది. దీంతో పోటీ రసకందాయంలో పడింది. టెక్కలి నియోజకవర్గంలో ఇప్పుడు అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు ఖరారయ్యారు. తెలుగుదేశం పార్టీ నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తప్ప మరెవరూ బరిలోకి దిగరు. అది వాస్తవం. టెక్కలిలో 2014, 2019 ఎన్నికల్లో అచ్చెన్నాయుడు గెలుపొందారు. హ్యాట్రిక్ విజయం కోసం ఆయన మూడోసారి ప్రయత్నం చేస్తున్నారు. అచ్చెన్న వరసగా రెండుసార్లు ఎమ్మెల్యే కావడంతో ప్రజల్లోనూ కొంత అసంతృప్తి ఉంది. ఇక అచ్చెన్నాయుడు టీడీపీ అధ్యక్షుడు అయిన తర్వాత టెక్కలి నియోజకవర్గంలో క్యాడర్‌ను పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. తమపై కేసులు పెడుతున్నా వచ్చి పట్టించుకోవడం లేదని అంటున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కావడంతో ఆయన అంతటా పర్యటించాల్సి ఉండటంతో టెక్కలిని కొంత నిర్లక్ష్యం చేశారని క్యాడరే చెబుతుంది. అధికారంలో ఉన్నప్పుడు కూడా మంత్రి పదవిలో ఉన్నా పెద్దగా క్యాడర్‌కు అందుబాటులో లేకపోవడం అచ్చెన్నకు మైనస్ పాయింట్ అని అంటున్నారు. అచ్చెన్నకు క్యాడర్ నుంచి పూర్తి సహకారం అందుతుందా? లేదా? అన్నది ప్రశ్న. అచ్చెన్న బుజ్జగిస్తున్నా కొందరు ససేమిరా అంటున్నారట. ఇక అధికార పార్టీ అభ్యర్థిగా వైసీపీ అధినేత జగన్ దువ్వాడ శ్రీనివాస్‌ను ప్రకటించారు. ఆయనకు కూడా నోటి దురుసు ఎక్కువ. దువ్వాడ శ్రీనివాస్‌ను జగన్ ఎమ్మెల్సీని చేశారు. నియోజకవర్గంలో ఇన్‌ఛార్జి బాధ్యతలను అప్పగించారు. దీంతో ఆయనకే టిక్కెట్ అనుకున్నారు. కొంత కాలం జరిగిన బహిరంగ సభలో జగన్ అధికారికంగా ప్రకటించారు. దీంతో అచ్చెన్న, దువ్వాడల మధ్య పోటీ ఉండనుంది. జగన్ ఎమ్మెల్సీగా దువ్వాడను ఎంపిక చేయడంతో అభ్యర్థిత్వంపై చాలా మంది ఆశలు పెట్టుకున్నారు. అందులో పేరాడ తిలక్ ఒకరు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన పేరాడ తిలక్‌ను క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమించారు. దీంతో మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి కూడా ఈసారి టెక్కలి టిక్కెట్ తనదేననుకున్నారు.ఇందుకేనట గెలుపు ఎవరదినేది కానీ వాళ్లిద్దరినీ కాదని జగన్ దువ్వాడ శ్రీనివాస్‌కే జగన్ జై కొట్టడంతో నాయకుల మధ్య విభేదాలు భగ్గుమం టున్నాయి. ఒకరినొకరు రేపటి ఎన్నికల్లో సహకరించుకునేంత సీన్ లేదని తెలిసిపోతుంది. అంతే కాదు ఇద్దరిలో ఎవరైనా పార్టీ మారినా మారే అవకాశాలున్నాయంటున్నారు. దువ్వాడ శ్రీనివాస్ కేవలం తమ సామాజికవర్గం క్యాడర్‌తోనే సక్రమంగా ఉంటారు. మిగిలిన వారితో అంత సఖ్యత లేకపోవడం టెక్కలి వైసీపీకి మైనస్ అనే చెప్పాలి. 2024 ఎన్నికల్లో ఈసారి ఎవరిది విజయం అంటే ఖచ్చితంగా వీరిదేనని చెప్పలేని పరిస్థితుల నేపథ్యంలో టెక్కలి నియోజకవర్గంలో ఎన్నికలు రసవత్తరంగా సాగుతున్నాయి. మరి చివరకు గెలుపు ఎవరదనేది చూడాల్సి ఉంది.

# అనిల్ ఒంటరేనా...

**నెల్లూరు:**



నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మధ్య మాటల తూటాలు పేలడంతో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఒకరి బలహీ నతలు ఇంకొకరు బయట పెట్టుకునేవరకు వెళ్లింది వ్యవహారం. నీ సంగతి తేలుస్తానంటే, నీ చర్మం ఒలిచేస్తానంటూ సవాళ్లు విసురుకున్నారు. ఆధిపత్య పోరుని రోడ్డున పడేసుకున్నారు. నెల్లూరు జిల్లాలో అనిల్ కి తొలిదఫా మంత్రి పదవి రావడం స్థానిక నాయకుల్లో కొంతమందికి ఇష్టం లేదనేది బహిరంగ రహస్యమే. కానీ బీసీ కోటాలో అనిల్ కి తొలిదఫా మంత్రి పదవి ఇచ్చి ప్రోత్సహించారు సీఎం జగన్. రెండో దఫా ఆయనకు మంత్రి పదవి పోయింది. ఆ స్థానం కాకాణి గోవర్ధన రెడ్డికి దక్కింది. దీంతో నెల్లూరులో రాజకీయం మారింది. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా గోవర్ధన్ రెడ్డి అప్పటికే ఎమ్మెల్యేలందరితో సఖ్యతతో ఉండేవారు. ఆ తర్వాత ఆయన స్థానంలో జిల్లా అధ్యక్ష పదవిని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి అప్పగించారు, కాకాణి కేవలం మంత్రిగానే కొనసాగుతున్నారు. కాకాణి మంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత నెల్లూరులో జరిగిన ఫ్లెక్సీ వార్ అనిల్ కి ఆయనకు మధ్య ఉన్న విభేదాలు బయటపెట్టాయి. ఓ సారి సీఎం జగన్ వద్ద కూడా అనిల్, కాకాణి మధ్య పంచాయితీ జరిగింది. ఆ తర్వాత కూడా వారిద్దరూ కలసి లేరు. మాజీ మంత్రి అనిల్ కి వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి మధ్య విభేదాలున్నాయి, పక్క నియోజకవర్గం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కూడా వైరం ఇటీవలే పెరిగింది. ఆమధ్య ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి రాజమోహన్ రెడ్డితో కూడా మాటల యుద్ధం జరిగింది. పోనీ ఈ ముగ్గురు పార్టీనుంచి బయటకెళ్లిపోయారనుకుంటే.. మిగతా వారితో కూడా పెద్దగా మాటలు కలిసే సందర్భాలు లేవు. ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డితో అనిల్ కు విభేదాలు న్నాయని ఇటీవల పుకార్లు గుప్పు మన్నాయి. ఆ తర్వాత వారిద్దరూ కలసి కనిపించినా పరిస్థితిలో మార్పు లేదం టున్నారు. ఇక నెల్లూరు సిటీ విషయానికొస్తే, సగం మంది కార్పొరేటర్లు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తో కలసిపోయారు. వారంతా అనిల్ కి వ్యతిరేక వర్గంగా మారారు. నెల్లూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ తో కూడా అనిల్ కి సఖ్యత లేదు. ఆమధ్య ముక్కాల ఫ్లెక్సీలు చించివేసిన ఆరోపణలు కూడా అనిల్ వర్గంపై ఉన్నాయి. దాదాపుగా అనిల్ నెల్లూరు జిల్లాలో ఒంటరిగా మారి పోయారు. ఇతర నియోజకవర్గాల ఎమ్మె ల్యేలతో పడదు, సొంత నియోజకవర్గంలో కూడా ఇద్దరు కీలక నేతలు ఆయనకు వ్యతిరేకంగా మారిపోయారు. కానీ అనిల్ మాత్రం తనకు జగన్, జనం.. ఈ రెండే కీలకం అని చెబుతుంటారు. అనిల్ గెలుపోటముల సంగతి పక్కనపెడితే... ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయనకు కనీసం టికెట్ వస్తుందా లేదా అనే అనుమానాలు బలపడుతున్నాయి. ఇటీవల ఎమ్మెల్యే అనిల్ స్వయంగా టికెట్ విషయంలో నర్మగర్భంగా వ్యాఖ్యలు చేసారు. తనకు టికెట్ ఇవ్వనని సీఎం జగన్ చెప్పినా.. తాను గెటౌట్ అన్నా కూడా పార్టీనుంచి వెళ్లిపోను అన్నారు. నెల్లూరు సిటీలో ప్రస్తుతానికి వైసీపీకి అనిల్ కి మించిన ప్రత్యామ్నాయం లేదు. కానీ పరిస్థితి రోజు రోజుకీ ఇలా తయారవుతుంటే మాత్రం కచ్చితంగా ఆ విషయంలో అధిష్టానం ఆలోచనలు మారే అవకాశముంది. దానికోసమే అనిల్ వైరి వర్గాలు ప్రయత్నిస్తున్నాయి. ఆయన్ను ఒంటరి చేయడానికి సర్వ శక్తులు ఒడ్డుతున్నాయి. ఈ యుద్ధంలో అనిల్ ఇంట గెలిచి ఆ తర్వాత రచ్చ గెలవాలి. అది సాధ్య మవుతుండా...? లేదా..? తేలాల్సి ఉంది.

# కరెంట్ ఆఫీసుల్లో 2 వేలు మార్చుకోండి

## విద్యుత్ శాఖ బంపర్ ఆఫర్

**హైదరాబాద్:**

రూ.2 వేల నోట్ల చలామణిపై ఆర్‌బీఐ సంచలన ప్రకటన చేసింది. క్లీన్ నోట్ పాలసీలో భాగంగా రూ. 2 వేల నోట్లను ఉపసంహరిం చుకుంటున్నట్లు వెల్లడిం చింది. ప్రజలు తమ వద్ద ఉన్న నోట్లను మార్చుకునేందుకు సెప్టెంబర్ 30 వరకు అవకాశం ఇచ్చింది. అంటే సెప్టెంబర్ 30 తర్వాత రూ. 2 వేల నోట్లు చిత్తు కాగితాలతో సమానమనే చెప్పాలి. 2016 నవంబర్‌లో రూ. 2 వేల నోట్లను ఆర్‌బీఐ చలామణిలోకి తీసుకురాగా.. 2018-19 ఆర్థిక సంవత్సరంలోనే వాటి ముద్రణను నిలిపేసింది. దాదాపు నాలుగేళ్లుగా వాటిని ముద్రించటం లేదు.ప్రస్తుతం రూ. 2 వేల నోట్లు సామాన్య ప్రజల వద్ద లేవనే చెప్పాలి. చాలా తక్కువ మంది వద్ద మాత్రమే రూ. 2 వేల నోట్లు ఉన్నాయి. అలాంటి వారు బ్యాంకులకు, ఏటీఎం సెంటర్లకు పరుగులు పెడుతున్నారు. అయితే రూ. 2 వేల నోట్లు మార్పిడిపై విద్యుత్ శాఖ పేరుతో సోషల్ మీడియాలో ఓ పోస్ట్ వైరల్ అవుతోంది. రూ. 2 వేల నోట్లు మార్చుకునే వారు విద్యుత్ బిల్లుల బకాయిలు, అడ్వాన్స్ రూపంలో చెల్లించుకోవాలని ఆ పోస్టు సారాంశం."2000 నోట్లు రద్దయిన కారణంగా మీ దగ్గర ఉన్న రూ. 2 వేల నోట్లు మార్చుకునేందుకు గొప్ప అవకాశం. నోట్లు మార్చుకునే వారు కరెంట్ బిల్లుల బకాయిలు, అడ్వాన్స్‌గా కట్టుకోబడును. మా యె?క్క కౌంటర్లు ప్రతి గ్రామంలోనూ ప్రతి రోజూ తెరిచి ఉంటాయి. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యుత్ వినియోగదారుడు ఉపయోగించుకోగలరు. - విద్యుత్ శాఖ" పేరుతో పోస్ట్ వైరల్‌గా మారింది. అయితే విద్యుత్ శాఖ మాత్రం అధికారికంగా దీనిపై ఎలాంటి ప్రకటన వెలువరించలేదని చెబుతోంది. ఇలాంటి పోస్టుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు.ప్రజలు తమ వద్ద ఉన్న రూ. 2 వేల నోట్లను డైరెక్ట్‌గా బ్యాంకుకు వెళ్లి మార్చుకోవచ్చు. లేదా ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లోనూ వాటిని మార్చుకునే వెసులబాటు కల్పించారు. అయితే నోట్ల మార్పిడిపై పరిమితి విధించారు. ఒక వ్యక్తి, ఒక ట్రాన్సాక్షన్‌లో రూ.20 వేల వరకు మాత్రమే మార్చుకునే వీలుంది. అంటే పది పెద్ద నోట్లను మాత్రమే మార్చుకోవచ్చు. ఈ అవకాశం సెప్టెంబర్ 30 వరకు ఉంది. ఆ తర్వాత ఆ నోట్లు చెల్లని నోట్లుగా పరిగణించబడతాయి.ఆర్‌బీఐ ప్రకటనతో ప్రజలు ఏటీఎం సెంటర్లు, బ్యాంకులకు పరగులు పెడుతున్నారు. ఏటీఎం సెంటర్లలోని డిపాజిట్ మిషన్లలో వాటిని డిపాజిట్ చేస్తున్నారు. ఇక బ్యాంకులకు వెళ్లి తమ ఖాతాలో డబ్బును జమ చేసుకుంటున్నారు. బ్యాంకుల్లో కానీ, బ్యాంకింగేతర సంస్థల్లో కానీ రూ.2 వేల నోట్లను మార్చుకోవడానికి ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరంలేదని ఆర్‌బీఐ స్పష్టం చేసింది.

## ఏసిబి వలలో అవినీతి తిమింగలం

## పంచాయతీ రాజ్ డీ ఈ రుద్రరాజు రవి

**చిత్తూరు**

పంచాయతీ రాజ్ శాఖ డీఈ రుద్రరాజు రవి ఏసీబీ వలలో చిక్కాడు. రవి కి సంబంధించి తిరుపతిలో 5 చోట్ల చిత్తూరులో ఏసీబీ అధికారులు రెండు చోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు. చిత్తూరులో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ రాజ్ డీ ఈ రుద్రరాజు రవి యొక్క తిరుపతి ఇంట్లో ఏసిబి దాడులు జరిగాయి. అయనకు సంబంధించిన మొత్తం ఐదు చోట్ల ఏసిబి దాడులు చేసినట్లు సమాచారం. ఇందులో భాగంగానే చిత్తూరులోని జైల్ ఖానా స్ట్రీట్ లోని అయన తల్లి నివాసంలో సోదాలు జరిగాయి. సోదాల్లో పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ క్వారీలు, ఇళ్ళ స్థలాల పత్రాలు స్వాధీనం చేసుకున్నారు.

## హాస్పిటల్ గేటు మూసివేసి వైసిపి కార్యకర్తలు ధర్నా

**కర్నూలు**

కర్నూలు విశ్వభారతి హాస్పిటల్ దగ్గర ఉద్రిక్తత నెలకొంది. ఎంపి అవినాష్ రెడ్డిని సీబీఐ అరెస్టు చేస్తుందన్న సమాచారంతో అక్కడ భారీగా వైసిపి కార్యకర్తలు గుమిగూడారు. ఎంఎల్ఏలుడ సుధాకర్, హఫీజ్ ఖాన్, రాంభూపాల్ రెడ్డి, ఆర్థర్ లు అక్కడికి చేరుకున్నారు. ప్రధాన గేటు మూసివేసి వైసిపి కార్యకర్తలు బైఠాయించారు.

## ఎమ్మెల్యే జోగారావుపై పిర్యాదు

**సాలూరు**

సాలూరు టౌన్ పోలీస్ స్టేషన్లో పార్వతిపురం వైసిపి ఎమ్మెల్యే అలజంగి జోగారావు పై ఫిర్యాదు నమోదయింది. శనివారం పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామంలో ప్రధాన రహదారిపై చంద్రబాబు నాయుడు దిష్టిబొమ్మను దగ్ధం చేసినందుకుగాను ఎమ్మెల్యే అలజంగి జోగారావు పై ఫిర్యాదు చేసినట్లు మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి మాజీ ఎమ్మెల్యే ఆర్ పీ భోంజ్ దేవ్ పేర్కొన్నారు ..

## ఈదురు గాలులతో రైతులకు తీరని నష్టం

**అన్నమయ్య**



సుండుపల్లె మండలంలోని పెదినేని కాలువ గ్రామపంచాయతీ ఈడిగ పల్లెకు చెందిన సుంకర రామకృష్ణయ్య కు చెందిన మామిడి చెట్లు ఈదరగాలుల ప్రభావానికి నేలకొరిగాయి. భారీగా మామిడికాయలు రాలిపోయాయి. ప్రతి ఏడాది మామిడి రైతులకు నష్టాలు తప్పడం లేదు. ప్రభుత్వం నుండి ఎటువంటి నష్టపరిహారం అందకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది అయినా ప్రభుత్వ అధికారులు నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారం వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నారు. అలాగే ఆ పరిసర ప్రాంతాల్లో మరి కొంతమంది రైతులకు తీరని నష్టం వాటిల్లిందని రైతన్నలు చెబుతున్నారు.

## సంగారెడ్డి లో ఆగ్రహించిన రైతన్నలు

**సంగారెడ్డి**

జిల్లాలో రైతులు ఆగ్రహించారు. పటాన్చెరు భానూర్ గ్రామంలో గత నెల రోజులుగా గొనె సంచులు ఇవ్వకుండా ధాన్యం కొనుగోలు చేయకపోవటంతో రైతులు ఆందోళనకు దిగారు. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ధాన్యం తడిసి పోవడంతో తమకు న్యాయం చేయాలంటూ ధాన్యానికి నిప్పుపెట్టి ధర్నాకు దిగారు.

## సముద్ర తీరంలో ఉద్రిక్తత

**బాపట్ల**

బాపట్ల జిల్లా వేటపాలెం మండలంలోని సముద్రతీర ప్రాంతాల్లో ఉద్రికత్త వాతావారణం నెలకొంది. రామాపూరం.. కటారివారి పాలెం గ్రామల మధ్య ఘర్షణ వాతావారణం నెలకొనడంతో అదనపు బలగాలతో పోలీసులు ఇరుగ్రామల మధ్య భారిగా మోహరించారు. రామపురం లో ఓ వ్యక్తి క్షుద్రపూజలు చేశాడనే అనుమానంతో గ్రామం నుండి వెలివేశారు. క్షుద్రపూజల భయంతో గ్రామామికి చెందిన 85 కుటుంబాలు కటారివారిపాలెం తీరప్రాంతాల్లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు. 103 గ్రామల మత్స్యకార పెద్దలు వలస వేళ్ళిన 85 కుటుంబాలను తిరిగి స్వగ్రామమైన రామాపురంలో కలిపేందుకు కటారివారిపాలెం రామపురానికి చెందిన ఇరువర్గీయులతో చర్చలు జరిపారు. చర్చలు జరుగుతుండగా పరస్పరం వాగ్వాదం ఘర్షణకు దిగారు. దింతో ఇరువురికి గాయాలు అయ్యాయి. గతంలో బల్ల వల, ఐల వల విషయంలో తీవ్ర ఘర్షణ చోటుచేసుకోవడంతో ముందుస్తుగా ఏటువంటి ఘర్షణలు చోటుచేసుకోకుండా ఇరుమత్స్యకార గ్రామల మధ్య పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేప్పటారు.

# కొడాలి నాని మౌనం ఎందుకో

**విజయవాడ :**



కొడాలి నాని తెలుగు రాష్ట్రాలలో పరిచయం అక్కర్లేని పేరు. జగన్ తొలి కేబినెట్ లో మంత్రిగా పని చేసిన ఆయన తనకు మాత్రమే ప్రత్యేకమైన బూతుల మంత్రి అని బిరుదు కూడా పొందారు. మంత్రిగా ఆయన చేసే వ్యాఖ్యలు, విమర్శలు విలువలకు వలువలు ఒలిచేసినట్లుగా ఉండేవి. ముఖ్యంగా అవసరం ఉన్నా లేకపోయినా, సందర్భం ఉన్నా లేకపోయినా కొడాలి నాని తెలుగుదేశం అధినేత చంద్రబాబు, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పై అనుచిత విమర్శలు చేసి వార్తల్లో నిలిచేవారు.ఆయన మాట్లాడే భాష ఎంత మాత్రం ఆమోదయోగ్యంగా లేకపోయినా.. దానినే వాడుతూ ఒక విధంగా నెగటివ్ పాపులారిటీ విపరీతంగా పొందారు. అదే సమయంలో ఆయన అనుచిత వ్యాఖ్యలను సీఎం జగన్ ఏ మాత్రం ఖండించకపోవడం, పైపెచ్చు ముసిముసి నవ్వులతో ప్రోత్సహించడంతో నాని ఇంకా రెచ్చిపోయేవారు. నవ్విన నాప చేనే పండుతుంది అన్నట్లుగా.. బూతుల మంత్రిగా జగన్ తొలి కేబినెట్ లో ఓ వెలుగు వెలిగిన కొడాలి నానికి చిత్రంగా మలి కేబినెట్ లో స్థానం లేకుండా పోయింది. పునర్వ్యవస్థీకరణలో నాని మంత్రి పదవి ఊడింది. ఆ సమయంలో ఆయన ఒకింత అసంతృప్తికి లోనయ్యారు. నోటికి తాళం వేసుకుని ఓ పశువుల పాకలో పడుకున్న ఫొటోలు అప్పట్లో తెగ వైరల్ అయ్యాయి కూడా. సరే కొంత కాలం మౌన మునిలా మారిపోయిన కొడాలి నాని ఆ తరువాత మళ్లీ తన నోటికి పని చెప్పడం ప్రారంభించారు. అది వేరే సంగతి. మధ్యలో సంక్రాంతి సందర్భంగా గుడివాడలో కాసినో నిర్వహించారంటూ పెద్ద ఎత్తున విమర్శలూ ఎదుర్కొన్నారు. ఇవన్నీ పక్కన పెడితే కొడాలి నాని మరోసారి నోటికి తాళం వేసుకున్నట్లుగా కనిపిస్తోంది. బీజేపీ ఏపీలోని వైసీపీ ప్రభుత్వంపై ఎక్కడికక్కడ చార్జిషీట్లు విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగానే గుడివాడలో బీజేపీ చార్జ్ షీట్ కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ సునీల్ దియోధర్ నానిపై, నాని భాషపై, ఆయన కాసినో వ్యవహారంపై విమర్శలు గుప్పించారు. అటువంటి వ్యక్తిని అసెంబ్లీలోకే అడుగు పెట్టనీయకూడదని అన్నారు. అంతే కాకుండా ఇటువంటి నేతలను తమ పార్టీ అధికారంలోకి వస్తే జైల్లో పెట్టిస్తామన్నారు. సరే.. సునీల్ దియోధర్ విమర్శించినది అలాంటిలాంటి నేతను కాదు.. నోరు విప్పితే బూతులు, దుర్భాషలు వినా మరొకటి రాని కొడాలి నానిని. మరి నాని ఊరుకుంటారా? తన నోటికి పదును పెట్టారు. సునీల్ దియోదర్ ని పకోడీగాడు అంటూ వ్యాఖ్యానించారు. ఆయన లాంటి నాయకుల వల్లే కర్నాటకలో బీజేపీ ఓడిపోయిందన్నారు. దీంతో బీజేపీ మండి పడింది. సాధారణంగా నానిని విమర్శించడానికి కానీ, ఆయన విమర్శలకు స్పందించడానికి కానీ ఎవరూ పెద్దగా ఇష్టపడరు. బురదలో రాయి వేయడం ఎందుకని మిన్నకుంటారు. కానీ బీజేపీ అలా ఊరుకోలేదు. తీవ్రంగా స్పందించింది. సవాళ్లు విసిరింది. నాని వాచాలతకు ఫుల్ స్టాప్ పెట్టాల్సిందే అన్న నిర్ణయానికి వచ్చినట్లుగా ఎదురుదాడికి దిగింది. గుడివాడలో అభివృద్ధి, వైసీపీ పాలనపై బహిరంగ చర్చకు సవాల్ విసిరింది. ఇందుకు గన్నవరం బస్టాండ్ ను వేదికగా నిర్ణయించింది. మామూలుగా అయినే నాని ఇలాంటి సవాళ్లకు వెంటనే స్పందిస్తారు, సై అంటారు. కానీ బీజేపీ సవాల్ కు మాత్రం నాని నుంచి ఎటువంటి స్పందనా లేదు. నోటికి తాళం వేసుకున్నట్లు కూర్చున్నారు.వైసీపీ అధిష్ఠానం నోరు నొక్కేసిందో.. లేక బీజేపీతో శతృత్వం పెట్టుకుంటే మొదటికే మోసం వస్తుందని భయపడ్డారో కానీ నాని మౌనమునిగా మారిపోయారు. అయితే బీజేపీ మాత్రం నానిని వదలడం లేదు. సవాళ్ల మీద సవాళ్లు విసురుతోంది. నోరెత్తితే ఊరుకోమన్నట్లుగా హెచ్చరికలు జారీ చేస్తోంది. అయిన దానికీ కాని దానికీ బూతులతో విరుచుకుపడే నాని మౌనం వెనుక జగన్ హెచ్చరిక, మందలింపు ఉందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. బీజేపీకి కోపం వస్తే.. జగన్ పుట్టి మునుగుతుందన్న భయంతోనే వైసీపీ అధిష్ఠానం నాని నోటికి తాళం వేసిందంటున్నారు.

# రోడ్డు తవ్వకాలపై నిషేధం

**హైదరాబాద్ :**

జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్డు కటింగ్, తవ్వకాలపై నిషేధం విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు రోడ్డు తవ్వకాలు, కటింగ్‌పై బ్యాన్ విధించింది. రానున్న వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని జీహెచ్ఎంసీ ఈ నిర్ణయం తీసుకుంది. వర్షాకాలం ముగిసేంతవరకు దాదాపు అక్టోబర్ 31 వరకు ఈ నిషేధం అమల్లో ఉండే అవకాశముందని తెలుస్తోంది.అత్యవసరంగా రోడ్లను తవ్వాల్సిన అవసరం వచ్చినప్పుడు జీహెచ్ఎంసీ కమిషనర్ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అనుమతి పొందిన తర్వాత తవ్వకాలు చేపట్టే ప్రదేశంలో ఎలాంటి ఘటనలు చోటుచేసుకోండా జాగ్రత్తలు పాటించాలి. అనుమతి తీసుకోకుండా రోడ్లపై తవ్వకాలు చేపడితే అధికారులు కఠిన చర్యలు తీసుకోనున్నారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే దానికి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లే బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిన శాఖలు లేదా ఏజెన్సీలు భవిష్యత్తులో రోడ్ల కటింగ్ కోసం దరఖాస్తు చేసుకుంటే పరిశీలన ఉంటుందని తెలిపారు.ప్రస్తుతం హైదరాబాద్‌లో మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్, ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్, కొన్ని ప్రభుత్వ శాఖలు వివిధ ప్రాంతాల్లో రోడ్లను తవ్వి పనులు చేపడుతున్నాయి. ఇక్కడ రోడ్ల కోతలను నిలిపివేయడంతో ;తాత్కాలికంగా రోడ్డను పునరుద్ధరణ చేయాలని జీహెచ్ఎంసీ సూచించింది. మే 31 నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు సూచించింది. వాహనదారులకు అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించింది.

# నాలుగు రాష్ట్రాలపై కాంగ్రెస్ గురి...

**న్యూఢిల్లీ :**



ఈ మధ్యే గుజరాత, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో ఎన్నికలు జరిగాయి. ఈ మూడు రాష్ట్రాల్లో ఒక్క గుజరాత్‌లో తప్ప మిగతా రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ ఓడిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కర్ణాటకలో ప్రభుత్వ ఏర్పాటు కూడా పూర్తైంది. ఇక ఇప్పుడు అసలు సవాళ్లు ఎదుర్కోనుంది ఆ పార్టీ. అందులోనూ 2024లో లోక్‌సభ ఎన్నికల్లో ఉనికి చాటుకోవడం చాలా ముఖ్యం. ఇక అసెంబ్లీ ఎన్నికల విషయానికొస్తే...తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నాలుగు రాష్ట్రాల్లో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పెట్టుకుంది కాంగ్రెస్. హిమాచల్, కర్ణాటక ఇచ్చిన జోష్‌తోనే ఈ ఎన్నికల బరిలోకి దిగనున్నాయి. ఇప్పటికే యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకుంది. మే 24వ తేదీన కాంగ్రెస్ హైకమాండ్ కీలక భేటీకి పిలుపునిచ్చింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కసరత్తు చేయనుంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో ఈ భేటీ జరగనుంది. పదవుల కోసం పోరాటాల వల్ల దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్‌ల్ అంతర్గత విభేదాలు తలెత్తుతున్నాయి. కర్ణాటకలోనూ ఇదే తప్పదని బీజేపీ నేతలు గట్టిగానే విమర్శించారు. కానీ...హైకమాండ్ చాలా బ్యాలెన్స్‌డ్‌గా వ్యవహరించింది. సిద్దరామయ్య, డీకే శివకుమార్ మధ్య ఎలాంటి విభేదాలు రాకుండా పవర్ షేరింగ్ చేసింది. వాళ్లను బుజ్జగించింది. కర్ణాటకలో యుద్ధం ముగిసినా...రాజస్థాన్‌లో మాత్రం ఇంకా అవే సమస్యలు కొనసాగుతున్నాయి. సచిన్ పైలట్, గహ్లోట్ మధ్య విభేదాలు పెరుగుతున్నాయి. సొంత ప్రభుత్వంపైనే తిరుగుబాటు చేశారు సచిన్ పైలట్. సీఎం కుర్చీ కోసం చాలా ఆరాట పడుతున్నారు. అటు గహ్లోట్ మాత్రం సీఎం కుర్చీ నుంచి దిగేదే లేదని తేల్చి చెబుతున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అస్థిరతకూ కారణమయ్యారు సచిన్ పైలట్. బీజేపీ నేతలతో కుమ్మక్కై కుట్ర చేశారని అశోక్ గహ్లోట్ చాలా సందర్భాల్లో విమర్శించారు. అప్పటి నుంచి పైలట్, గహ్లోట్‌కి మధ్య వైరం దూరం పెరుగుతూ వచ్చాయి. పవర్ షేరింగ్ ఫార్ములా కర్ణాటకలో వర్కౌట్ అయినా...రాజస్థాన్‌లో వర్కౌట్ అవుతుందా లేదా అన్నది క్లారిటీ లేదు. ఇక మధ్యప్రదేశ్ విషయానికొస్తే...అక్కడ కాంగ్రెస్‌కి జరిగిన అతి పెద్ద నష్టం..జ్యోతిరాదిత్య సింధియా పార్టీని వీడటం. ఆయనతో పాటు 22 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. ఫలితంగా..2020లో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోయింది. రెబల్స్ అంతా బీజేపీలో చేరి ఆ పార్టీ తరపున పోటీ చేసి గెలిచారు. అయితే...ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వంపై ప్రజల్లో కొంత వ్యతిరేకత కనిపిస్తోంది. దీన్నే తమకు అనుకూలంగా మలుచుకోవాలని చూస్తోంది కాంగ్రెస్. ఈసారి ఎలాగైనా గెలవాలని గట్టిగా కసరత్తు చేస్తోంది. తెలంగాణలో కేసీఆర్ సర్కార్‌పై దాడి మొదలు పెట్టింది. తెలంగాణలోనూ కచ్చితంగా అధికారంలోకి వస్తామని కొందరు స్థానిక నేతలు చెబుతున్నా...అంత క్యాడర్ ఉందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే...భారత్ జోడో యాత్ర వల్ల కాంగ్రెస్‌కి బూస్టప్ వచ్చిందని హైకమాండ్ భావిస్తోంది. అందుకే...కర్ణాటక గెలుపుకి క్రెడిట్ అంతా రాహుల్‌కే ఇచ్చేశారు సీనియర్ నేతలు. ఇదో జోష్‌తో బరిలోకి దిగితే రానున్న 4 రాష్ట్రాల ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమాగా ఉంది.

# శ్రీనివాసపురంలో గాలివాన బీభత్సం

**బద్వేలు**



గోపవరం మండలం జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీనివాసపురం గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం గాలివాన బీభత్సం సృష్టించింది. జోరు వాన కురుస్తుండటంతొ తల దాచుకునేందుకు ఆసరా కై గోడ వద్దకు వెళ్లిన వ్యక్తి అదే గోడ కూలి మీద పడడంతో పిల్లకాయల చిన్నసుబ్బయ్య(55)అనే వ్యక్తి మరణించిన ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది.మృతుని బంధువులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని బేతాయపల్లె కు చెందిన పిల్లకాయల చిన్నసుబ్బయ్య అనే వ్యక్తి ఆదివారం తన స్వగ్రామమైన బేతాయపల్లెకు ద్విచక్ర వాహనంపై బద్వేలు నుంచి బయలు దేరడమైంది.మార్గ మధ్యలో శ్రీనివాసపురం సమీపానికి చేరుకునే టప్పటికి, వర్షం పడుతుండటంతో జాతీయరహదారికి పక్కనే వున్న రేకుల షెడ్ గోడ వద్ద తల దాచుకునేందుకు వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో విపరీతంగా గాలులు వీచడంతో గోడ విరిగి సుబ్బయ్య మీద పడటంతో అతను సంఘటనా స్థలిలోనే మరణించాడన్నారు.కాగా అదే సమయానికి గాలుల భీభత్సానికి సమీపంలోని విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డ క్రమంలో తెగిపడ్డ విద్యుత్ తీగల వల్ల విద్యుదా ఘాతానికి గురై సుబ్బయ్య మృతి చెంది వుండే అవకాశ ముందని స్థానికులు సందేహాలను వెలబుచ్చుతున్నారు. జరిగిన ఘటనపై బద్వేలు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ప్రజావాణి సమస్యలను అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**జగిత్యాల**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ మంద మకరంద తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 21 ఫిర్యాదులు, వినతులు వచ్చాయిని అధికారులు తెలిపారు..ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# కొలువులు కావాలంటే కమలం రావాల్సిందే

**ఈనెల 30 నుండి జూన్ 30 వరకు మహా జన సంపర్క్ అభియాన్**

**తెలంగాణకు కేసీఆర్ మెయిన్ విలన్...**

**కాంగ్రెస్, ఎంఐఎం సహ విలన్లు,**

**కమ్యూనిస్టులు ఆకు రౌడీలు**

**గెలవలేని చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులను ఎలక్షన్ ఫండ్ ఇస్తున్న కేసీఆర్-బండి సంజయ్**

**హైదరాబాద్ లో ఘనంగా ప్రారంభమైన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు**

**హైదరాబాద్**

తెలంగాణలో కొలువులు కావాలంటే కమలం రావాల్సిందేననే నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కేంద్రంతోపాటు రాష్ట్రంలో బీజేపీ ఉంటే తెలంగాణకు ఎంతో మేలు జరిగేదని... దీనిని దృష్టిలో ఉంచుకుని డబుల్ ఇంజిన్ సర్కారుంటేనే తెలంగాణలో డబుల్ అభివృద్ధి సాధ్యమనే అంశాన్ని గడపగడపకూ తీసుకెళ్లాలని కోరారు. అట్లాగే కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 9 ఏళ్ల పాలనలో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంతోపాటు తెలంగాణకు చేకూర్చిన ప్రయోజనాలను ఇంటింటికీ తెలియజేసేందుకు ఈనెల 30 నుండి వచ్చే నెల 30 వరకు మహా జన సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా9 ఏళ్ల మోదీ పాలనలో తెలంగాణకు జరిగిన ప్రయోజనాలను వివరించారు.

హైదరాబాద్ లోని చంపాపేటలో ఈ రోజు బండి సంజయ్ అధ్యక్షతన ప్రారంభమైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, డాక్టర్ లక్ష్మణ్, మధ్యప్రదేశ్ ఇంఛార్జీ మరళీధర్ రావు, జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ, తెలంగాణ రాష్ట్ర సహ ఇంఛార్జీ అరవింద్ మీనన్, తమిళనాడు సహ ఇంఛార్జీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఇంద్రసేనారెడ్డి, ఏపీ జితేందర్ రెడ్డి, ఈటల రాజేందర్, వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ కేవీఎన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు అహర్నిశలు క్రుషి చేస్తున్న నాయకులు, కార్యకర్తలందరికీ అభినందనలు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీజేపీ ఒంటరిగా పోటీ చేసి అధికారాన్ని చేజిక్కుంచుకోవడం తథ్యం. ?

కేంద్ర ప్రభుత్వం 9 ఏళ్లలో చేపట్టిన కార్యక్రమాలను గ్రామగ్రామాన, గడప గడపకూ చేర్చాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను నిర్వహిస్తున్నాం. ఈనెల 30 నుండి జూన్ 30 వరకు మహా జన సంపర్క్ అభియాన్ పేరుతో కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందించామని అన్నారు.

దేశంతోపాటు తెలంగాణ అభివృద్ధి కోసం నరేంద్రమోదీ ప్రభుత్వం ఎంతో క్రుషి చేస్తున్నా కేసీఆర్ ప్రభుత్వ మూర్ఖత్వంతో అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగడం లేదు. కేంద్రం చేపట్టిన కార్యక్రమాలను, ఇస్తున్న నిధులను ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాం. మోదీ ప్రధాని 9 ఏళ్ల పాలనలో భారత్ విశ్వగురు స్థానానికి ఎదుగుతోంది. పేద కుటుంబం నుండి వచ్చిన మోదీకి పేదల కష్టాలను గుర్తించారు. వారి జీవితాల్లో మార్పుతో దేశ ప్రగతి సాధ్యమనే ఉద్దేశంతో పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. గుజరాత్ లో రాత్రిపూట బయటకు వస్తే మహిళలు చెంబు పట్టుకుని బహిర్భుమికి వెళుతున్న ద్రుశ్యాన్ని చూసిన నరేంద్రమోదీ.. స్వచ్ఛ భారత్ పేరుతో టాయిలెట్ల నిర్మాణం చేపట్టారు.

తెలంగాణ రాష్ట్రానికి 2 లక్షల 40 వేల ఇండ్లు మంజూరు చేశారు. మరో 5 లక్షల ఇండ్లను మంజూరు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉన్నా... మంజూరైనవే కట్టలేక పేదలకు అందాల్సిన ఇండ్లను దక్కకుండా చేసిండు కేసీఆర్...దేశం మొత్తం 9 కోట్ల 50 లక్షల పేద కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తే.. అందులో తెలంగాణ అడిగినన్ని కనెక్షన్లు ఇచ్చినారు. మొత్తం 11 లక్షల 50 వేల గ్యాస్ కనెక్షన్లు ఈ రాష్ట్రానికే ఇచ్చారు. కోటి కుటుంబాలున్న తెలంగాణలో దాదాపు 30 లక్షల టాయిలెట్లు నిర్మించారు. అంటే ప్రతి మూడు కుటుంబాల్లో ఒకరికి మోదీ ప్రభుత్వం టాయిలెట్ నిర్మించింది. ఇది నా లెక్క కాదు.. రాష్ట్ర ప్రభుత్వ లెక్కలే... కోవిడ్ సమయంలో తిండిలేకుండా ఎవరూ పస్తులుండకూడదనే ఉద్దేశంతో 9 వేల కోట్ల రూపాయల విలువైన 25 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పేదలకు ఉచితంగా పంపిణీ చేసిన ఘనత మోదీగారిదేనని అన్నారు.

# రూ.50 కోట్లతో జహంగీర్ పీర్ దర్గా అభివృద్ధి పనులు..

**హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వం దేవాలయాలు, ప్రార్థనా మందిరాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే హిందూ దేవాలయాలైన యాదాద్రిని అద్భుతంగా పునర్నిర్మించారు. కొండగట్టు, బాసర ఆలయాల అభివృద్ధికి చర్యలు చేపట్టారు. కొండగట్టు ఆలయ అభివృద్ధికి రూ. 600 కోట్ల బడ్జెట్‌ను కేటాయించగా.. ఆలయ అభివృద్ధి పనులు మె?దలయ్యాయి.ఇక మతసామరస్యానికి ప్రతీకైన జహంగీర్ పీర్ దర్గా అభివృద్ధి పనులు సైతం త్వరలో ప్రారంభం కానున్నాయి. హైదరాబాద్ నగరానికి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల పరిధిలో గల ఈ దర్గాకు కులం, మతం, లింగ భేదం లేకుండా వారాంతాల్లో, శుక్రవారాల్లో తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు ఈ దర్గాను సందర్శిస్తారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత.. 2017లో సీఎం కేసీఆర్ దర్గాను సందర్శించి మె?క్కులు తీర్చుకున్నారు. దర్గా అభివృద్ధికి రూ. 50 కోట్ల నిధులు ప్రకటించారు. ఈ మేరకు త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నట్లు టీఎస్ వక్ఫ్ బోర్డు చైర్మన్ మసీవుల్లాఖాన్ తెలిపారు. పనుల ప్రారంభానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. కొన్ని చట్టపరమైన అడ్డంకుల వల్ల దర్గా అభివృద్ధి పనులు ఆలస్యమయ్యాయని... ఇప్పుడా అడ్డంకులు తొలిగిపోవటంతో త్వరలోనే పనులు ప్రారంభవుతాయని చెప్పారు.దర్గా అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం దాదాపు 30 ఎకరాల భూమిని సేకరించిందన్నారు. విశాలమైన నియాజ్ ఖానా, సమా ఖానా, దుకాణాలు, వినోద సౌకర్యాలు, పార్కులు, కాటేజీలు, పార్కింగ్, అంతర్గత రోడ్లు తదితర అభివృద్ధి పనుల కోసం దాదాపు రూ.50 కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు ఆయన చెప్పారు. ప్రాజెక్ట్ మాస్టర్ ప్లాన్ సిద్ధంగా ఉందని.. ప్రముఖ సంస్థకు పనులను అప్పజెప్పనున్నట్లు మసీవుల్లాఖాన్ వెల్లడించారు. ప్రణాళిక ప్రకారం దర్గా మధ్యలో ఉంటుందని.. అర కిలోమీటరు దూరం నుంచి కూడా మందిరాన్ని సులభంగా చూడవచ్చునని చెప్పారు. అనేక సౌకర్యాలతో ఈ దర్గాను టూరిస్ట్ హబ్‌గా మార్చేందుకు ప్రణాళిక రూపొందించనట్లు వెల్లడించారు. మెగా పార్కింగ్ కాంప్లెక్స్‌తో పాటు అతిథి గృహాలు కూడా నిర్మించనున్నట్లు తెలిపారు.

# తెలంగాణలో మహిళా లాభార్థి

**హైదరాబాద్:**

కర్ణాటక ఎన్నికల అనంతరం బీజేపీ జాతీయ నాయకత్వం పూర్తి దృష్టిని తెలంగాణపైనే పెట్టింది. తెలంగాణను టార్గెట్‌గా ఫిక్స్ చేసుకుంది. ఏడాది చివరిలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఇప్పటి నుంచే ఓటర్లను ఆకర్షించే పనిలో పడింది. కేంద్ర ప్రభుత్వ స్కీమ్స్‌ను ప్రజలకు అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు ఒక ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసుకుని రంగంలోకి దిగింది. 'కమల్ మిత్ర' పేరుతో ఈ బృందం యాక్టివిటీని క్రమంగా పెంచనుంది. మహిళా ఓటర్లనే టార్గెట్‌గా పెట్టుకున్న కమలదళం వారికి కేంద్ర ప్రభుత్వ పథకాలపై సవివరంగా వివరించేలా కార్యకర్తలకు శిక్షణనివ్వనుంది. ఇదిలా ఉండగా ఇప్పటికే మహిళలకు సంబంధించి 'మహిళా లాభార్థి' పేరిట కోటి సెల్ఫీల కార్యక్రమాన్ని చేపట్టిన బీజేపీ మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు మరో దఫా 'కమల్ మిత్ర'తో చేరువవ్వాలని చూస్తోంది.'కమల్ మిత్ర'ను పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వనతి శ్రీనివాస్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఆపై మహిళా పలు రాష్ట్రాలకు చెందిన మోర్చా నేతలతోనూ మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసు కున్నారు. తెలంగాణ బీజేపీకి చెందిన మహిళా కార్యకర్తలకు తొలిరోజు ట్రైనింగ్‌లో ఉజ్వల్ స్కీమ్‌పై శిక్షణనిచ్చారు. కేవలం మహిళలకు చెందిన పలు పథకాల్లో అతి ముఖ్యమైన 15 స్కీమ్స్‌ను ఎంచుకుని లబ్ధిదారులకు చేరువ చేసేలా ప్లాన్ చేస్తోంది.దేశవ్యాప్తంగా ఇప్పటికే ఎన్నో పథకాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తోందని చెబుతున్న బీజేపీ.. ఇంకా ఆ పథకాలు అందనివారెవరైనా ఉన్నారా? అని ఆరా తీయనుంది. సెంట్రల్ స్కీమ్స్ అందని వారికి పథకాలను అందించడమే టార్గెట్‌గా పెట్టుకుంది. సెంట్రల్ స్కీమ్స్‌లో అతి ప్రధానమైన 15 స్కీమ్స్‌ను అర్హులందరికీ అందించేందుకు బీజేపీ ఏర్పాట్లు చేసుకుంటోంది.ప్రధానమంత్రి ఉజ్వల యోజన, ముద్ర, సపోర్ట్ టు ట్రైనింగ్ అండ్ ఎంప్లాయ్మెంట్ ప్రోగ్రాం ఫర్ విమెన్, నేషనల్ సోషల్ అసిస్టెంట్ ప్రోగ్రాం, సుకన్య సమృద్ధి యోజన, మహిళా సమ్మాన్ సేవింగ్ స్కీం, గవర్నమెంట్ ఈ - మార్కెట్ ప్లేస్, ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన కార్యక్రమం, సంపూర్ణ పోషకాహారం కోసం ప్రధానమంత్రి విస్తృత పథకం, ఉద్యం సఖి తదితర స్కీమ్స్ ఉన్నాయి. వీటితో ఎంతమంది లబ్ధి పొందుతున్నారు? ఎంతమందికి అందించాల్సి ఉందనే ప్రాతిపదికన లిస్ట్ ఔట్ చేయనున్నారు. ఒక్కో లోక్ సభకు దాదాపు 200 మంది మహిళా కార్యకర్తలను బీజేపీ ఎంపిక చేయనుంది. వారికి 15 రోజుల పాటు శిక్షణ అందించనుంది. ఒక్కో రోజు ఒక్కో స్కీమ్‌పై వర్చువల్ పద్ధతిలో వారికి ట్రైనింగ్ ఇవ్వనున్నారు. అర్హత ఉండి కూడా ఇప్పటి వరకు సెంట్రల్ స్కీమ్స్ లబ్ధికి ఎందుకు దూరమయ్యారనే కారణాలను విశ్లేషించుకున్న కాషాయ పార్టీ ఆ సమస్యకు చెక్ పెట్టేలా ప్రణాళికలు చేస్తోంది.ఆయా స్కీమ్స్ దరఖాస్తుకు కావాల్సినవేంటి? అనే చిన్న అంశం నుంచి మొదలు స్కీమ్ లబ్ధిదారుకు అందేవరకు నేతలు శ్రమించాలని జాతీయ నాయకత్వం ఆదేశించింది. ఆపై లబ్ధిదారుల డేటాను ఆన్ లైన్ ద్వారా ఎన్ రోల్ చేయాలని నేతలకు హైకమాండ్ దిశానిర్దేశం చేసింది. 'కమల్ మిత్ర' బృందం పూర్తిగా మహిళలకు సంబంధించిన పథకాలపైనే పని చేయనుంది. మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

# జరిగిన అసిస్టెంట్ ప్రొఫెసర్లకు నియామక పత్రాల అందజేసిన మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్**

శిల్పకళ వేదికలో జరిగిన అసిస్టెంట్ ప్రొఫెసర్లకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులుగా చేరుతున్న మీ అందరికి వైద్యారోగ్య శాఖ మంత్రిగా స్వాగతం పలుకుతున్నాను. ప్రజల ప్రాణాలను కాపాడేలా మిమ్మల్ని తీర్చిదిద్దిన మీ తల్లిదండ్రులకు, మీ ఉపాధ్యాయులకు ఈ వేదికగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ప్రభుత్వ వైద్యారోగ్య వ్యవస్థను పటిష్టం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మొత్తంలో మెడికల్ కాలేజీలు, ఆసుపత్రులు నిర్మించారు. వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బందిని భర్తీ చేస్తున్నారని అన్నారు.

ఇందులో భాగంగా, టీచింగ్ ఆసుపత్రుల్లో సేవలు అందించేందుకు గాను, 34 స్పెషాలిటీల్లో 1,061 మందికి ఒకేసారి పోస్టింగ్ లు ఇస్తున్నాం. ఇది దేశంలో వైద్య విద్యలో రికార్డ్. సీఎం కెసిఆర్ వల్లే ఇది సాధ్యం అయింది. ఇది విప్లవాత్మక చర్య. కేవలం 5 నెలల్లోనే అత్యంత పారదర్శకంగా నియామక ప్రక్రియ పూర్తి చేసి, అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇచ్చేందుకు కృషి చేసిన వైద్య సిబ్బందికి అభినందనలు. ఇదే వేదికగా గత నెలలో 969 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నియామక పత్రాలు అందించాము. 5204 స్టాఫ్ నర్స్ పోస్టుల భర్తీ ప్రక్రియను త్వరలో ఆన్ లైన్ లో (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) నిర్వహించుకోబోతున్నాం. ఎన్నో ఏళ్ల కలను సాకారం చేస్తూ, సీఎం కేసీఆర్ వైద్య శాఖలోని ఏడు విభాగాల్లో మొత్తం 1331 కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేశారు. ఇందులో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, పారామెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్, ఆయుష్ విభాగానికి చెందిన డాక్టర్లు ఉన్నారనిఅన్నరు. గడిచిన 9 ఏళ్లలో ఒక్క వైద్యారోగ్య శాఖలోనే 22,263 పోస్టులు భర్తీ చేసుకోగా, మరో 9,222 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నది. రెండుమూడు నెలల్లో ఇది పూర్తవుతుంది. మొత్తంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత 31,484 పోస్టుల నియామక ప్రక్రియకు శ్రీకారం చుట్టాం. కొందరు ఉద్యోగాలు ఇవ్వడం లేదని అంటున్నారు. వారు కల్లుండి చూడలేక పోతున్నారు. 'మెడిసిన్స్ క్యూర్ డిసీజెస్, బట్ ఓన్లీ డాక్టర్స్ కెన్ క్యూర్ పేషెంట్స్' . రోగులతో ప్రేమగా మాట్లాడితే వారి వ్యాధి సగం తగ్గుతుంది. మందులు రోగాన్ని నయం చేస్తే, వైద్యులు మాత్రమే రోగిని పూర్తి ఆరోగ్య వంతున్ని చేస్తారు. ఎన్ని మందులు ఇచ్చాము అనేదానికంటే, మీరు ప్రేమగా మాట్లాడే మాట, మీరు ఇచ్చే ధైర్యం సగం రోగాన్ని తగ్గిస్తుంది. మానసికంగా రోగికి ఆత్మవిశ్వాసం కలిగిస్తుంది. వైద్య విద్యార్థుల మీద ప్రభుత్వం కోటి రూపాయల వరకు ఖర్చు చేస్తున్నది. దానిని వైద్య సేవల ద్వారా సమాజానికి తిరిగి ఇవ్వండి. ప్రాణం పోసేది అమ్మ అయితే, ఆనారోగ్యం బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న వారికి వైద్యం అందించి పునర్ జన్మ ఇచ్చేది ఒక్క వైద్యుడు మాత్రమే. ఆ వృత్తికి మరింత గౌరవాన్ని పెంచాలని కోరుతున్నాను. దేశాన్ని కాపాడే సైనికులు, దేశానికి అన్నం పెట్టే రైతులు, ప్రజల ప్రాణాలు కాపాడే వైద్యులు ఎంతో గొప్ప వారు. వారందరి సేవలు ఎంతో గొప్పవి. ఒక కుటుంబంలో ఒకరికి రోగం వస్తే, చికిత్స కోసం లక్షల రూపాయలు అప్పుచేసి, ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఉండే. కుటుంబ పరిస్థితిపై, పిల్లల చదువుపై, వారి భవిష్యత్ ఎంతో ప్రభావితం అయ్యేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఖరీదైన వైద్యం పేదలకు అందుతున్నదని అన్నారు.

మహబూబాబాద్, నాగర్ కర్నూల్, జయశంకర్ భూపాలపల్లి వంటి మారుమూల మెడికల్ కాలేజ్ లకు పదుల సంఖ్యలో డాక్టర్లు వెళ్తున్నారు. దీంతో అవి బలోపేతం కానున్నాయి. నీతి అయోగ్ ర్యాంకింగ్ లో తెలంగాణ ప్రస్తుతం మూడో స్థానంలో ఉన్నాం. అందరం కలిసి మొదటి స్థానానికి వచ్చేలా కృషి చేద్దాం

మిషన్ భగీరథ, పల్లె, ప్రగతి, పట్టణ ప్రగతి వంటి కార్యక్రమాల ద్వారా సీజనల్ ఫివర్లు దాదాపు తగ్గించాము. బ స్తీ దవాఖానలు, పల్లె దవాఖనాల ద్వారా పెద్ద ఆసుపత్రుల్లో ఒపి లోడ్ తగ్గించాం. దీంతో టెర్షియరి సేవలపై మరింత దృష్టి పెట్టి అవకాశం కలిగింది..గతంలో ఎన్నడూ లేని విధంగా రూ. 12,364 కోట్ల బడ్జెట్ పెట్టుకున్నాం. ఒక్కొక్కరి వైద్యం పట్ల చేస్తున్న తలసరి ఖర్చు రూ. 3,532. దేశంలో మూడో స్థానం. మందులు, పరికరాలు లేవనే పరిస్థితి లేకుండా అన్ని ఆన్ లైన్ చేశాం. టీ డయాగ్నొస్టిక్ ద్వారా ప్రస్తుతం 57 రకాల పరీక్షలు చేస్తున్నాం. మరో నెల రోజుల్లో 134 కు పెంచ బోతున్నమని వెల్లడించారు

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ధర్నాలో పాల్గొన్న షర్మిల

**రంగారెడ్డి**

షాద్ నగర్ నియోజక వర్గం లో లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కోసం అఖిలపక్షం చేస్తున్న మహా ధర్నాలో వైఎస్సార్ తెలంగాన పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల పాల్గొన్నారు.వైఎస్ షర్మిల మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు లో వైఎస్సార్ పాదయాత్ర చేశాడు. ఇక్కడ వలసలు చూసి కరువు చూసి చలించి పోయాడు. అధికారంలో వచ్చిన వెంటనే కల్వకుర్తి,భీమా,నెట్టెంపాడు లాంటి ప్రాజెక్టులు కట్టి లక్షల ఎకరాలకు సాగునీరు అందించారు. అయన రైతు పక్షపాతని అన్నారు.ఉచిత విద్యుత్ ఇచ్చాడు,విద్యుత్ బకాయిలు మాఫీ చేశాడు. అయన హయాంలో వ్యవసాయం పండుగలా ఉండేది. ఇదే పాలమూరు జిల్లాలో ప్రతి ఏకరాకు నీళ్ళు ఇవ్వాలని అనుకున్నాడు. వైఎస్సార్ బ్రతికి ఉంటే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ ఎప్పుడో పూర్తి అయ్యేది. మనస్ఫూర్తిగా చేయాలని అనుకున్నాడు. కలలు కనాలి అంటే దమ్ముండాలి అని వైఎస్సార్ అన్నాడట. ఆనాడే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ బీజం పడింది. వైఎస్సార్ ఎంతో తపన పడ్డాడు. జూరాల నుంచి వరద నీటిని ఎత్తిపోసి 12 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని అనుకున్నాడు. అయన ప్లానింగ్ ప్రకారం జూరాల నుంచి నీళ్లు ఎత్తిపోసి ఉంటే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ మొదటి పాయింట్ అయ్యేది. ఇక్కడ నుంచే పాలమూరు ,రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు సాగునీరు అందేది. 20 టీఎంసీ నీళ్లను స్టోరేజ్ చేయాలని అనుకున్నారు. కేసీఅర్ ముఖ్యమంత్రి అయ్యాక పాలమూరు ప్రాజెక్ట్ ను రీ డిజైన్ చేశాడు. రీ డిజైన్ చేసి లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్ట్ ను చివరి పాయింట్ చేశాడు. రీ డిజైన్ చేసినా ఈ రిజర్వాయర్ కు తట్టెడు మట్టి మోయాలేదు. అసలు పాలమూరు ప్రాజెక్ట్ ద్వారా ఒక్క ఎకరాకు సాగునీరు ఇచ్చింది లేదని ఆరోపించారు. ప్రాజెక్ట్ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. పాలమూరు ప్రాజెక్ట్ ను 48 నెలల్లో పూర్తి చేస్తామని మాట ఇచ్చాడు. ఇప్పుడు 8 ఏళ్లు దాటినా ప్రాజెక్ట్ పూర్తి కాలేదు. ఇప్పుడు అనుమతులు లేవట. 32 వేల కోట్ల ప్రాజెక్ట్ కి 22 వేల కోట్లు ఖర్చు చేశాడు. అనుమతులు లేవని చెప్పిన ప్రాజెక్ట్ కి ఇన్ని వేల కోట్లు ఎందుకు ఖర్చు చేశారు. 90 టీఎంసీల ప్రాజెక్ట్ ను 9 టీఎంసీలకు కుదించారు. సాగునీటి ప్రాజెక్ట్ ను త్రాగునీటి కుదించారు. కోర్ట్ ముట్టికాయలు వేసిందని అబద్ధాలు చెప్తున్నారు. మోసాలు చేస్తున్నారు. కేసీఅర్ సీఎం గా ఉన్నంత కాలం రైతు బాగుపడడు.రైతుకు శాపమే నని అన్నారు.

# శ్వాస, ఊపిరి అన్నీ బెజవాడ పార్లమెంట్ కోసమే

**బెజవాడ**

సంచలనాలకు కేరాఫ్ అడ్రెస్‌గా ఉండే టీడీపీ ఎంపీ కేశినేని నాని మరోసారి సంచలన కామెంట్స్ చేశారు. తాను జీవితాంతం రాజకీయాల్లో ఉండాలని కోరుకునే వ్యక్తిని కాదన్నారు. తనకు ఎంపీ టికెట్ ఇస్తే పోటీ చేస్తా లేకుంటే కేశినేని భవన్‌లో కూర్చొని ప్రజలకు సేవ చేసుకుంటానంటూ వ్యాఖ్యానించారు. కొన్ని రోజులుగా సైలెంట్‌గా ఉంటూ వస్తున్న టీడీపీ ఎంపీ కేశినేని నాని మరోసారి హాట్ టాపిక్ అయ్యారు. ఆదివారంలో వైసీపీ ఎమ్మెల్యేపై పొగడ్తల వర్షం కురిపించిన నాని ఇవాళ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంచి పనులు ఎవరు చేస్తే వాళ్లను అభినందిస్తానన్నారు నాని. వైసీపీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ నాలుగేళ్లుగా తనకు తెలుసు అన్నారు కేశినేని నాని. వాళ్ళు మంచి చేస్తున్నారు కాబట్టి ప్రశంసించాను అన్నారు. తనకు తెలిసినంత వరకు మొండి తోక బ్రదర్స్ చాలా మంచి వాళ్లు అని మరోసారి కితాబు ఇచ్చారు. ఇసుకలో వాటాలు, మైనింగ్‌లో వాటాలు ఇవ్వకపోతే ధర్నా చేసేలా బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు చేయబోనంటూ నాని సీరియస్ కామెంట్స్ చేశారు. బెజవాడ పార్లమెంట్‌కు ఎవరు మంచి చేస్తే వాళ్ళతో కలుస్తానన్నారు. తెలంగాణ కోసం గొంగళి పురుగునైనా ముద్దాడుతా అని కేసిఆర్ అంటే తాను బెజవాడ పార్లమెంట్ అభివృద్ధి కోసం ముళ్ళ పందితో అయినా కలుస్తాను అంటూ వ్యాఖ్యానించారు. ఎంపీగా ఉన్న తాను పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి చేయాలంటే అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు సహకరించాలన్నారు నాని. వైసీపీలో ఉన్నప్పటికీ ఎమ్మెల్యేలు ఉదయభాను, మొండి తోక సమన్వయము చేసుకోవటం వల్ల ఎంపీ ల్యాండ్ నిధులు ఇచ్చి పనులు చేస్తున్నాను అన్నారు. ప్రతిపక్షాలతో సిద్ధాంత పరమైన ఫైట్ ఉంటుందన్నారు కేశినేని నాని. బెజవాడ అభివృద్ధి కోసం ఎవరితోనైనా కలిసి పనిచేసేందుకు సిద్ధమని తెలిపారు. తాను ఢిల్లీ మనిషిని అన్నారు. ఎంపీగా ఉన్నా లేకపోయినా తనకు ఉన్న పరిచయాలతో బెజవాడ ప్రజలకు సేవ చేస్తానని చెప్పుకొచ్చారు. తాను ఏమన్నా మాట్లాడితే పార్టీ మారుతున్నా అని ప్రచారం చేస్తున్నారని ప్రత్యర్థులను ఎద్దేవా చేశారు. తన వల్ల టీడీపీకి నాలుగు ఓట్లు పడాలి అనే పనులే చేస్తానన్నారు.

గడ్కరీ, చంద్రబాబుకి తాను శిష్యుడినని చెప్పుకొచ్చారు కేశినేని నాని. వెనుకబడిన బెజవాడ పార్లమెంట్ అభివృద్ధి కోసమే పని చేస్తానన్నారు. తన శ్వాస, ఊపిరి అన్నీ బెజవాడ పార్లమెంట్ కోసమే అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారు.

# మంత్రి కేటీఆర్ అమెరికా పర్యటన బిజీబిజీ

**నెవడా**



అమెరికాలో పర్యటిస్తున్న తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్.. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు. అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులను కలుస్తూ బిజీబిజీగా గడుపుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని సౌకర్యాలు. రాష్ట్ర ప్రభుత్వం అందించే రాయితీలు, ఇతర అంశాలను వివరిస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నారు. మిగతా రాష్ట్రాల కంటే తెలంగాణ ఏయే అంశాల్లో ఉత్తమంగా ఉంది, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, ఇచ్చే రాయితీలు, టీఎస్ బీపాస్ లాంటి విధానాల గురించి చెబుతూ ఇప్పటికే పలు కంపెనీలతో ఒప్పందాలు పూర్తి చేసుకున్నారు. ఈ నెల 16న తేదీన మంత్రి కేటీఆర్ అమెరికా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజినీర్స్(ఏఎస్సీఈ) ఆధ్వర్యంలో నెవడా రాష్ట్రంలోని హెండర్సన్ లో ఈ నెల 21 నుండి 25 వరకు జరగనున్న వరల్డ్ ఎన్విరాన్మెంట్ అండ్ వాటర్ రిసోర్సెస్ కాంగ్రెస్ లో కేటీఆర్ ప్రారంభోపన్యాసం చేయనున్నారు. నీటి వనరుల నిర్వహణ, ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ చిత్రం ఏ విధంగా మారిందో కేటీఆర్ వివరించనున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతలు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ కార్యక్రమాలతో తెలంగాణలో సాధించిన విజయాలపై కేటీఆర్ ప్రసంగించనున్నారు. గత ఐదు రోజులుగా న్యూయార్క్, వాషింగ్టన్ డీసీ, హ్యూస్టన్ తదితర నగరాల్లో కేటీఆర్ బృందం పర్యటించింది. ఇప్పటికే అనేక దిగ్గజ కంపెనీలు తమ పెట్టుబడులు, విస్తరణ ప్రణాళికలను ప్రకటించాయి. దిగ్గజ సంస్థ వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ హైదరాబాద్ లో తమ అంతర్జాతీయ అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. వైద్య పరికరాల ఉత్పత్తి, హెల్త్ కేర్ రంగంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెడ్ ట్రానిక్స్ కూడా రాష్ట్రంలో రూ.3 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. మాండీ హోల్డింగ్స్ తెలంగాణలో టెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. రాష్ట్రంలో ఇప్పటికే గ్లోబల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని కలిగి ఉన్న స్టోరబుల్ కంపెనీ మరిన్ని విస్తరణ ప్రణాళికలను ప్రకటించింది. వరంగల్ లో ఒక డెవలప్మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని రైట్ సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రకటించింది. వాషింగ్టన్ డీసీలో 30కి పైగా ఐటీ కంపెనీల యాజమాన్యాలతో మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సదర్భంగా ద్వితీయ శ్రేణి నగరాల్లో కంపెనీల కార్యాలయాల ఏర్పాటుకు కొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. జాప్‌కామ్ గ్రూప్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. జెనెసిస్ 50-60 మిలియన్ డాలర్లతో విస్తరణ ప్రణాళికను ప్రకటించింది. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల ప్రముఖులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బ్రిస్టల్ మైయర్స్ స్కిబ్ ఈవీపీ చీఫ్ డిజిటల్, టెక్నాలజీ అధికారి గ్రెగ్ మేయర్స్ బృందంతో మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. వింగ్సార్- ఇన్‌సర్ టెక్ కంపెనీ వ్యవస్థాపకుడు అవి బసు, ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకిం గ్ కంపెనీ ఆరోన్ క్యాపిటల్ ఛైర్మన్ డేవిడ్ వోల్ఫ్ సహా తదితర ప్రముఖు లతో మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. సాఫ్ట్‌వేర్ గ్లోబల్ డెలివరీ సెంటర్ తో పాటు ప్రిసిషన్ ఇంజినీరింగ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని హైదరాబాద్ లో ప్రారంభించడానికి టెక్నిప్ ఎఫ్ఎంసీ ముందుకొచ్చింది.

# నిరుద్యోగ యువత కోసం జాబ్‌మేళాలు

## త్వరలో 50 వేల మందికి ఉపాధి అవకాశాలు

**హైదరాబాద్**



తెలంగాణ యువజన సర్వీసుల శాఖ, టీఎస్ స్టెప్ల ఆధ్వర్యంలో హైదరాబాద్ కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాను మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తో కలిసి ఆయన జాబ్ మేళాను ప్రారంభించారు. 118 కంపెనీలలో సమారు 10 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన వారికి మంత్రి నియామక పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన మంత్రి శ్రీనివాస్ గౌడ్.. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ యువజన సర్వీసుల శాఖ- టీఎస్ స్టెప్ (వశ్రీజీనిణజీనిజీ ాబిజీబివ ానీఇతివబిం టనీతీ ంతీజీతినితినిణ జీనిట ఇఎజూశ్రీనీఎవనిబి ఖతీనీఎనీబితినీని)ల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 18 జాబ్ మేళాలు నిర్వహించటం జరిగిందన్నారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ కృషితో ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉన్న కంపెనీలు హైదరాబాదులో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయన్నారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాల వల్ల నేడు ఇండస్ట్రియల్ హబ్‌గా తెలంగాణ రాష్ట్రం గుర్తింపు పొందిందని చెప్పారు.ప్రతి జాబ్ మేళాలో 30 నుంచి 80 కంపెనీలు పాలుపంచుకుంటున్నాయని మంత్రి వెల్లడించారు. సాఫ్ట్‌వేర్, బీపీవో, ఫార్మా, రిటైల్, రియల్ ఎస్టేట్ రంగాల్లో నిరుద్యోగ యువతకు వారి అర్హతలకు తగ్గట్లుగా ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. ఇప్పటి వరకు నిర్వహించిన 18 జాబ్ మేళాలలో 97 వేల 19 మంది నిరుద్యోగ యువత యా ాఇఖ కు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. వారిని ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసి 30, 902 మందికి వివిధ సంస్థల్లో ఉద్యోగాలను కల్పించి నియామక పత్రాలు అందజేశామని అన్నారు. వివిధ సంస్థల్లో ఉద్యోగాలు పొందిన వారికి కనిష్టంగా నెలకు రూ.10 వేల నుంచి గరిష్టంగా రూ.80 వేల వరకు వేతనాలు అందుతున్నాయని చెప్పారు.

హైదరాబాద్ వచ్చినవాళ్లు కచ్చితంగా నీరా కేఫ్ చూడాలి: మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్‌లో త్వరలోనే 50 వేల మందికి ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు మంత్రి శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో జాబ్ మేళాలను నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉపాధిని కల్పించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వటం సాధ్యం కాదని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వెల్లడించారు

# మూడోసారి తప్పిన అంచనాలు...

**హైదరాబాద్:**

రాష్ట్ర ప్రభుత్వం వేసుకున్న బడ్జెట్ లెక్కల ప్రకారం సంక్షేమ పథకాలకు గతేడాది రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేయాల్సి ఉన్నది. కానీ ఆశించిన స్థాయిలో రిజర్వు బ్యాంకు నుంచి అప్పులు, కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్లు రాకపోవడంతో ఏకంగా రూ.39,701 కోట్ల మేర కోత పెట్టక తప్పలేదు. ఇందులో దళితబంధుకు బడ్జెట్ లెక్కల ప్రకారం రూ.17,700 కోట్లు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ వసూళ్లు లేకపోవడంతో పూర్తిగా కోత పెట్టింది.దీనికి తోడు మరికొన్ని వెల్ఫేర్ స్కీమ్‌ల అమలునూ పక్కకు పెట్టింది. రాష్ట్ర సొంత ఆదాయం లెక్కకు మించి వచ్చింది. మొత్తంగా రూ.1.26 లక్షల కోట్లుగా అంచనా వేసుకుంటే దానికన్నా అదనంగానే సమకూరింది. ఊహించినదానికన్నా మద్యం ద్వారా వచ్చే ఎక్సయిజ్ పన్ను రూ.970 కోట్లు ఎక్కువగా వచ్చింది. కేంద్రం నుంచి రావాల్సిన డివొల్యూషన్ ఎక్కువగానే వచ్చింది.పాత అప్పుల చెల్లింపులతోపాటు ప్రతి నెలా/క్వార్టర్ వడ్డీల చెల్లింపు సర్కారు అంచనాకు మించి పెరిగింది. గతేడాది మొత్తం రూ.18,911 కోట్ల మేర వడ్డీ చెల్లిస్తే సరిపోతుందని బడ్జెట్‌లో లెక్కలు వేసుకున్నది. కానీ చివరకు అది రూ.2,040 కోట్లు పెరిగి రూ.20,952 కోట్ల మేర కట్టాల్సి వచ్చింది. లెక్కలకు తగినట్లు ఆదాయ వనరులు లేకపోవడంతో అప్పులపాలై వడ్డీలకే ఎక్కువ మొత్తంలో చెల్లించాల్సి వచ్చింది.దీంతో చివరకు సంక్షేమ పథకాల్లో కోత పెట్టక తప్పలేదు. ఉద్యోగుల జీతాలు, రిటైర్డ్ ఎంప్లాయీస్ పింఛన్, పాత అప్పుల మీద వడ్డీ చెల్లింపులకు బడ్జెట్ లెక్కలకు మించి ఎక్కువ ఖర్చు చేయాల్సి వచ్చింది. ఇవన్నీ నివారించలేని ఖర్చులు కావడంతో చేతిలో డబ్బుల్లేక సబ్సిడీలు, సంక్షేమానికి కోత పెట్టాల్సి వచ్చింది. కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రొవిజినల్ లెక్కల్లో సర్కారు అంచనాలు ఎలా తలకిందులయ్యాయో వివరించింది. ఏ సంవత్సరం ఎంత వడ్డీ కట్టాలనే లెక్కలు సర్కారు దగ్గర పక్కాగా ఉన్నప్పటికీ అదనంగా రెండు వేల కోట్లు కట్టక తప్పలేదు.దీంతో సర్దుబాటు చేసుకోడానికి సంక్షేమం, సబ్సిడీల మీద కోత పెట్టాల్సి వచ్చింది. ఉద్యోగులకు డీఏ (కరువుభత్యం), కొన్ని కొత్త పోస్టుల నియామకాలు తదితరాలన్నీ ముందుకు రావడంతో అంచనాకు మించి అదనంగా నాలుగు వేల కోట్లు ఎక్కువగా ఖర్చు చేయాల్సి వచ్చింది. రిటైర్డ్ ఉద్యోగుల పింఛన్లకూ దాదాపు నాలుగున్నర వేల కోట్లు ఎక్కువ కేటాయించింది. సంక్షేమ పాలనలో అనేక రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా ఉన్నదని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం గతేడాది లక్ష్యాన్ని లక్ష కోట్లుగా నిర్దేశించుకున్నా, అందులో రూ.39,701 కోట్లను తొక్కిపెట్టింది. కేంద్రం నుంచి గ్రాంట్ల ద్వారా, రిజర్వు బ్యాంకు అప్పుల ద్వారా మొత్తంగా రూ.93,168 కోట్లు వస్తుందని బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు వేసుకున్నది.నిజానికి అంత మొత్తంలో రాదని బడ్జెట్‌ను రూపొందించిన ఆర్థిక శాఖ అధికారులకు స్పష్టంగా తెలుసు. కానీ బడ్జెట్ సైజును పెంచుకోవడం ద్వారా ఈ పద్దుల కింద అంచనాలను పెట్టుకోవడంతో పొందాల్సిన హక్కును వదులు కోరాదని భావించారు. కానీ చివరకు రూ.45,298 కోట్లు మాత్రమే అందాయి. సగానికి పైగా అంచనాలు తలకిందులయ్యాయి. రూ.47,870 కోట్లకు కోతపడింది. ఆ ఎఫెక్టుతో సంక్షేమం, సబ్సిడీలకు కోత పెట్టక తప్పలేదు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సైతం కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో వస్తాయన్న అంచనాలు భారీగానే బడ్జెట్‌లో పేర్కొన్నది. దీనికి తోడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి సైతం రూ.17,828 కోట్ల మేర ఇంటర్ స్టేట్ సెటిల్‌మెంట్ రూపంలో వస్తుందని అంచనా వేసుకున్నది. ఈ డబ్బు రాదని తెలిసినా బడ్జెట్ సైజును పెంచుకుని రాష్ట్రం ఆర్థికంగా వృద్ధి చెందుతున్నదనే మెసేజ్‌ను సమాజానికి పంపాలనుకున్నది.వచ్చే ఏడాది మార్చి చివరినాటికి ఈ అంచనాలు కచ్చితంగా తప్పు తాయన్న అభిప్రాయం రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారుల్లో వ్యక్తమవుతున్నది. మొదటి త్రైమాసికంలోనే రిజర్వు బ్యాంకు ద్వారా వస్తాయనుకున్న అంచనాలు తప్పాయి. సెంట్రల్ గ్రాంట్ల విషయంలోనూ తేడాలు వచ్చే ప్రమాదాన్ని అధికారులు పసిగట్టారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నిధులను సమకూర్చు కోకుంటే సంక్షేమం, సబ్సిడీలకు ఈసారి కూడా కోత పెట్టక తప్పదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎలాగూ ఉద్యోగుల జీతాలు, పింఛన్, కొన్ని పాత అప్పుల రీపేమెంట్, వాటి మీద వడ్డీ చెల్లింపు.. ఇలాంటివన్నీ తప్పనిసరి అవసరాలు కావడంతో వాయిదా వేసే అవకాశం లేదు.కానీ ఎన్నికల సంవత్సరం కావడంతో ఏ మార్గాల్లో ఆదాయాన్ని సమకూర్చుకుని సంక్షేమానికి కోత పెట్టకుండా ప్రభుత్వం ప్లాన్ చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. గతేడాది మొత్తంగా చేయాలనుకున్న రూ.2.19 లక్షల కోట్లలో కేవలం రూ.1.70 లక్షల కోట్లను మాత్రమే (78 శాతం) ఖర్చుచేసింది.

# సుంకులమ్మ లింగమయ్య విగ్రహ ప్రతిష్ట

**నంద్యాల**

నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలో సుంకులమ్మ లింగమయ్య, విగ్రహాలను ఊరేగింపు సందర్భముగా గ్రామ ప్రజలు భక్తులు పాల్గొని విగ్రహాలను ఊరేగించారు.అనంతరం నూతనంగా నిర్మించిన సుంకులమ్మ గుడిలో విగ్రహాలను ప్రతిష్టించారు. ఈ గుడి విగ్రహాలకు నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గారు వెంకట్ రెడ్డి విగ్రహాల తయారీకి విరాళం అందజేశారు. ఈరోజు మాదిగ పేటలో స్త్రీలు విరివిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టకు పురోహితులు జంధ్యాలచెంచు సుబ్బయ్య,వడ్డెమాను విశ్వం,ముఖ్య అతిథులుగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ గుడికి వైఎస్ఆర్సిపి నాయకుడు ఎన్ వెంకటరెడ్డి, 25 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. అలాగే గ్రామ ప్రజల విరాళాలతో గుడిని నిర్మించారు. గుడికి సెంట్రింగ్ పనుల నిమిత్తం భాష పోగు నాగమద్దయ్య, సహాయము అందజేశారు. గుడి నిర్వాహకులు మాజీ సర్పంచ్ దాసరి జకరయ్య, దాసరి ఏబన్న, బురద నాగులు, దానమయ్య, ఏసేపు, గురప్ప కుమారులు పెద్దమ్మది, కర్రెమద్ది, మరియుతెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రకంటి పౌలయ్య పాల్గొన్నారు. అనంతరం విగ్రహ ప్రతిష్టకు విచ్చేసిన భక్తులకు గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

# ఏపీయూడబ్ల్యూజే నిరసన ర్యాలీ

**నెల్లూరు**

రాష్ట్రంలో పాత్రికేయులపై జరుగుతున్న దాడులకు నిరసనగా నేడు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నెల్లూరు నీ ప్రెస్ క్లబ్ దగ్గర నుండి బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయనీ వెళ్లి అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కి విన్నతి పత్రం. అందజేయడం జరిగింది ఏపీయూడబ్ల్యూజే.రాష్ట్రనాయకత్వం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం జరిగే కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జరిగింది. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల జర్నలిస్టుల పైన జరిగిన దాడులను ఖండిస్తూ తక్షణం దాడులు అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ అదేవిధంగా రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు వల్లూరు వెంకటేశ్వర్లు ఎలక్ట్రానిక్ మీడియా సంఘం అధ్యక్షులు రమేష్ బాబు యూనియన్ ఉపాధ్యక్షులు దయాశంకర్, రవి కోశాధికారి హనూక్ ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇంచార్జ్ రామకృష్ణ, నాగరాజు యూనియన్ కార్యవర్గ సభ్యులు మహిళా జర్నలిస్టులు ఫోటోగ్రాఫర్లు కెమెరామెన్లు ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు స్థానిక పత్రికల ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రం వద్ద తిప్పలు

**హైదరాబాద్ :**

ఆరుగాలం పంట పండిస్తే బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుందామంటే పండించిన పంటకు గిట్టుబాటు రాకపాయే. ప్రభుత్వం మాత్రం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి. మీ కష్టానికి ఫలితం ఉంటుందని చెప్తున్నారు. కానీ కొనుగోలు కేంద్రాల వద్ద పరిస్థితి ఆలోచిస్తే అటు ప్రభుత్వం.. ఇటు రైతులు చెప్పే మాటలకు పొంతన లేకుండా పోయింది. కొనుగోలు కేంద్రానికి వరి ధాన్యం తీసుకొచ్చి 9 రోజులౌతున్నా. తేమ శాతం లేదు. తడిసిన ధాన్యం పేరుతో కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలో వరి సాగును బట్టి ఎంత ధాన్యం వస్తుంది. ఎన్ని గన్నీ బ్యాగులు అవసరం ఉంటుంది. ఏర్పాటు చేసిన ధాన్య కొనుగోలు కేంద్రాల నుంచి రోజుకు ఎంత సేకరించాలనే ఆలోచనతో జిల్లాలోని అధికారులు అడుగులు వేస్తారు. అందుకు తగ్గట్టుగానే ధాన్యం సేకరణలో వేగవంతం చేయాలి. కానీ క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణ నత్తనడకనే ఉంది. ఒక్కొక్క కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ధాన్యం తీసుకొచ్చి రోజులు గడుస్తుంది. రోజూ నిర్వాహకులు ఇవాళ, రేపు అంటూ కాలం గడుపుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2.65 లక్షల మెట్రిక్? టన్నుల ధాన్యం సేకరించాలి. కానీ ఇప్పటి వరకూ కేవలం 5 వేల మెట్రిక్? టన్నులను సేకరించడం విడ్డూరంగా ఉంది.రంగారెడ్డి, వికారాబాద్? జిల్లాలో ఎన్నడూ లేని విధంగా రైతులు వరి సాగు చేశారు. గతంలో పడిన వర్షాలకు చెరువులు, కుంటలల్లో నీరు నిల్వ ఉండడంతో భూగర్భ జలాలు అందుబాటులో ఉండడంతో రైతులు వరి వేశారు. ఈ యాసంగి పంటలను దృష్టిలో పెట్టుకొని సివిల్? సప్లయ్? అధికారులు రంగారెడ్డి, వికారాబాద్? జిల్లాలో వచ్చే వరి ధాన్యాన్ని అంచనా వేసుకున్నారు. రంగారెడ్డి జిల్లాలో 60 వేల మెట్రిక్? టన్నులు, వికారాబాద్? లక్షా 75వేల మెట్రిక్? టన్నుల ధాన్యం సేకరించాలని అంచనా వేశారు. అందుకు తగ్గట్టుగానే గన్నీ బ్యాగులు తీసుకున్నట్లు తెలిపారు. గతంలో ఎప్పుడూ కూడా ఇన్ని మెట్రిక్? టన్నులు సేకరించలేదని అధికారులు వివరిస్తున్నారు. ఈ యాసంగిలో రికార్డు స్థాయిలో వరి సాగు చేశారు.జిల్లాలో ధాన్యం సేకరణ అంచనాకు అనుగుణంగా రంగారెడ్డిలో 37, వికారాబాద్?లో 155 చొప్పున కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే రంగారెడ్డి జిల్లాలో 60వేల మెట్రిక్? టన్నులు, వికారాబాద్?లో లక్షా 75వేల మెట్రిక్? టన్నుల చొప్పున ధాన్యం సేకరించాల్సి ఉంది. ఇప్పటి వరకూ రంగారెడ్డిలో 4 వేలు, వికారాబాద్?లో 5 వేల మెట్రిక్? టన్నుల ధాన్యం కోనుగోలు చేశారు. ఈ పద్ధతిని వరి సేకరణ జరిగితే కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం వెనక్కి వెళ్లాల్సిన దుస్థితిని ప్రభుత్వమే కల్పించినట్లు అవుతుందనే ప్రశ్నలు ఉత్పన్నమైతున్నాయి.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద నిబంధనలు అమల్లో ఉన్నందున మెజార్టీ రైతులు ప్రైవేట్‌గా అమ్ముకు నేందుకు మొగ్గు చూపుతున్నారు. ధరతోపాటు సకాలంలో డబ్బులు చేతికి అందుతుండడం, రవాణా ఖర్చులు మిగిలిపోతుండడంతో ప్రైవేట్ వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల వద్ద తరుగు పేరుతో బస్తాకు 3 కిలోలు తగ్గిస్తున్నారు. దాంతోపాటు రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకెళ్లాల్సి ఉంటుంది. దాంతోపాటు సకాలంలో డబ్బులు చేతికి రాని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రైవేట్ వ్యక్తులు నేరుగా రైతుల పొలాల వద్దకే వచ్చి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. దాంతోపాటు వారికి వెంటనే డబ్బులు చెల్లిస్తున్నారు. తరుగు అసలే తీయడం లేదు. దానికితోడు రవాణా కర్చులు కూడా మిగిలిపోతున్నాయి. ధరలో కూడా వ్యత్యాసం ఉంటోంది. ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 2060 ఏ గ్రేడ్‌కు చెల్లిస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తులు రూ. 2300 వరకు చెల్లిస్తున్నారు. డబ్బులు ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లిస్తుండడంతో చాలామంది రైతులు ప్రైవేట్ వ్యక్తులకు ధాన్యం అమ్మేందుకు మొగ్గు చూపుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో వరి కోతలు మరో 15రోజుల్లో ప్రారంభం కానున్నాయి. వీరంతా ఎటువైపు వెళ్తారనేది వేచి చూడాలి. ప్రస్తుత లెక్కల ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆశించినమేర ధాన్యం సేకరించడం లేదు.

# తిరుమలలో పొగ మంచు

**తిరుమల**

హిమాలయ పర్వతాలను తలపించే విధంగా ఏడుకొండలను మంచు కప్పేసింది. మనస్సుకు ఆహ్లాదాన్ని కలిగించేలా చల్లటి గాలులు ఓవైపు పచ్చటి చెట్లు ఉల్లాసాన్ని కలిగిస్తున్నాయి. వేసవి తాపంతో అల్లడి పోయిన శ్రీవారి భక్తులకు ఉపశమనం కల్పిస్తూ గత రెండు రోజులుగా తేలిక పాటి వర్షం కురవడం కారణంగా తెల్లటి పొగ మంచు తిరుమల గిరులను మింగినట్లు తలపిస్తుంది. ప్రకృతి రామనీయతకు పుట్టినిల్లైన సప్తగిరులు తిరుమల యాత్రకు వచ్చే భక్తుల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కటాక్షంతో పాటుగా మరచి పోలేని అనుభూతిని నింపుతుంది. శేషాద్రి నిలయుడి సన్నిధిలో ప్రకృతి సోయగాలు యాత్రికులను ఎంతగానో కనువిందు చేశాయి. కలియుగ వైకుంఠ వాసి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు కొలువైయున్న తిరుమల పుణ్యక్షేత్రం మధురమైన ప్రకృతి అందాలకు నెలవు. సూర్యోదయం నుండి సూర్యాస్తమయం సమయాల్లో ఏడుకొండలను మంచు దుప్పటి కమ్మి వేసే అద్భుత దృశ్యం భక్తుల మధులను ఎంత గానో ఆకట్టుకుంటుంది. గత రెండు రోజులుగా వేసవి తాపం నుండి ఉపశమనం కల్పిస్తూ తిరుమలలో కురిసిన వర్షం కారణంగా తిరుమలలో ఉష్ణోగ్రత బాగా తగ్గింది. దీంతో తిరుమల ఘాట్ రోడ్డుతో పాటుగా, తిరుమల గిరులు మొత్తం మంచుతో కప్పుకున్నాయి. వైకుంఠంను తలపించేలా మంచు పొగ తిరుమలను వ్యాపించి ఉండడంను చూసి యాత్రికులు ఎంజాయ్ చేశారు.

## ఎన్.యు.జే. (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడిగా పురుషోత్తం నారగొని



నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఐ) జాతీయ కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయుడు పురుషోత్తం నారగొని నియమితులయ్యారు. ఇటీవల ఒడిస్సా రాష్ట్రంలోని జజ్పూర్ కేంద్రంగా నిర్వహించబడిన యూనియన్ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ఈ నియామకం జరిగింది. దక్షిణ భారతదేశంలోని తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తమిళనాడు కర్ణాటక కేరళ రాష్ట్రాల యూనియన్ కార్యక్రమాల పర్యవేక్షణ తదితర బాధ్యతలు నిర్వహిస్తారు. తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, జాప్ ఉపాధ్యక్షుడిగా, జాప్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా, తెలంగాణ జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ గా గతంలో ఈయన పని చేశారు. అలాగే ఎన్. యు . జే (ఐ ) జాతీయ కార్యవర్గ సభ్యులుగా సీనియర్ పాత్రికేయులు సిల్వేరి శ్రీశైలం, బుచ్చి రాములు, రాజన్న నియమితులయ్యారు. దక్షిణ భారతదేశంలో ఎన్ యు జె (ఐ) నీ బలోపేతం చేస్తానని, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జర్నలిస్టులకు రావలసిన అన్ని వసతు లను సౌకర్యాలను అందేలా తగు ప్రణాళికలు రూపొందించి ఉద్యమ నిర్మాణం చేస్తానని పురుషోత్తం నారగొని అన్నారు.

# తమ భర్తలను సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరిన పోలీసు భార్యలు

**కాకినాడ :**



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ నుండి రంప చోడవరం, చింతూరు సబ్ డివిజన్లలోనో అడవి ప్రాంతంలో పనిచేస్తున్న తమ భర్తలను జీవో నెంబర్ 71 ప్రకారం సొంత జిల్లాలలోకి బదిలీ చేయాలని కోరుతూ పోలీసుల భార్యలు, వారి కుటుంబ సభ్యులు జిల్లా పోలీస్ అధికారి ఎస్ సతీష్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతిక శుక్లాలకు సోమవారం వినతి పత్రంలను సమర్పించారు. 2022లో తూర్పుగోదావరి జిల్లాలో పనిచేస్తున్న తమ పోలీస్ భర్తలు జిల్లాల విభజనలో అల్లూరి సీతారామరాజు జిల్లా నూతనంగా ఏర్పాటు అయిందని ఆ జిల్లాలో రంపచోడవరం, చింతూరు సబ్ డివిజన్లకు తమ పోలీస్ భర్తలను బదిలీ చేశారన్నారు. తిరిగి వారి బదిలీల గురించి పాత తూర్పుగోదావరి జిల్లాలో చేయాలని కోరామని అలా కాకుండా అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోకి బదిలీ చేస్తున్నారని ఆ పోలీసు భార్యలు వాపోయారు. ఆ అల్లూరి జిల్లా అంతా గిరిజన ప్రాంతంగానే వస్తుందని వారు చెప్పారు. తామొకచోట తమ భర్తలు ఒక చోట పని చేయడం వల్ల ఆర్థిక బాధలు, కుటుంబ, అనారోగ్య సమస్యలు వల్ల తాము చాలా మనోవేదనలకు గురవుతున్నామని చెప్పారు. తక్షణమే అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండేళ్ల సర్వీసు నుండి ఐదేళ్ల సర్వీసు పూర్తయిన వారిని స్వంత జిల్లా, కాకినాడ జిల్లాలోనూ లేదా మైదాన ప్రాంతాలలోకి బదిలీ చేయాలని ఆ పోలీస్ భార్యలు ఆ ఇరువురు అధికారులను వేడుకొన్నారు. తాము ఒకచోట నివాసం ఉంటూ తమ పోలీసు భర్తలు ఒకచోట ఉండటం వల్ల కుటుంబ పరం ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. తక్షణమే ఈ సోమవారం నుండి ప్రారంభించిన బదిలీలలో తమ వాళ్లను సొంత జిల్లాలకు బదిలీ చేసి తమ ఆవేదన అర్థం చేసుకోవాలని పోలీస్ భార్యలు ఎస్పీ, కలెక్టర్లను వేడుకున్నారు.

# రాజకీయాల నుంచి రిటైర్ అవుతున్నట్టు సంకేతాలు

## బందరు సభలో పేర్ని నాని

**బందరు**

మాజీ మంత్రి, వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే పేర్ని నాని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రాజ కీయాల నుంచి రిటైర్ అవుతున్నట్టు సంకేతాలు ఇచ్చారు. సీఎం జగన్ సమక్షంలోనే ఆయన ఈ కామెంట్స్ చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. బందరు పోర్టు పనులకు ముఖ్యమంత్రి జగన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఆ సభలో మాట్లాడిన పేర్ని నాని తన రాజకీయ జీవితంపై కామెంట్స్ చేశారు. నాని మాట్లాడుతున్న టైంలో సమయం మించిపోతుందని వెనుక ఉన్న లీడర్ చెప్పారు. దీంతో ఆయన నువ్వు ఎంత గిల్లినా నేను తగ్గబోనని మాట్లాడి తీరుతానని అన్నారు. అందుకే రిటైర్ అవుతున్నానంటూ ప్రకటించేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బందరుకు పూర్వ వైభవం తీసుకొస్తున్నారని మాజీ మంత్రి పేర్ని నాని స్పష్టం చేశారు. బందరు పోర్టు నిర్మాణపనులను ప్రారంభించేందుకు సీఎం జగన్ మచిలీపట్నం వచ్చిన క్రమంలో భారత్ స్కౌట్స్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగం సభలో పేర్ని నాని ప్రసంగించారు. జగన్ చెప్పారంటే చేస్తారని ఇది ప్రజలందరికీ తెలుసు అన్నారు పేర్ని నాని. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు జగన్ పోర్టు పనులకు శంకుస్థాపన చేశారన్నారు. ఈ పనులు జరగకుండా చంద్రబాబు ఎన్ని ప్రయత్నాలు చేసినా వాటిని ఎదుర్కొని నిలబడి పనులు ప్రారంభించారన్నారు. బందరులో 25,090 మందికి ఇళ్లపట్టాలు ఇచ్చారన్నారు. మెడికల్ కాలేజీ తీసుకొచ్చిన ఘతన కూడా ఆయనదే అన్నారు. గోల్డ్ కవరింగ్ యూనిట్‌ను నిలబెట్టిన వ్యక్తి కూడా జగనే అన్నారు. ఇన్ని కార్యక్రమాలు చేస్తున్న జగన్ తనకంటే వయసులో చిన్న వాడని లేకుంటే ఆయనకు పాదాభివందనం చేసేవాడనని అన్నారు పేర్ని నాని. భవిష్యత్‌లో తనకు జగన్‌తో కలిసి సమావేసంలో పాల్గొనే ఛాన్స్ ఉంటుందో లేదో అని కూడా కామెంట్ చేశారు.

# మూడు పార్టీల మధ్య ఎన్నికల పొత్తు..

## సిపిఐ నారాయణ ఆసక్తికర వ్యాఖ్యలు..

ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏపీలో పొత్తుల రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ప్రభుత్వ ఓటును చీలనివ్వబోనంటున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్.. అంతా అనుకున్నట్లు జరిగితే టీడీపీ, జనసేన, బీజేపీ వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తాయని ఇటీవల పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఏపీలో ఎన్నికల పొత్తులపై సిపిఐ నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ,టీడీపీ,జనసేన కలిసి పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నాయని అన్నారు. అయితే ఈ కూటమి వచ్చినా రాష్ట్రంలో లాభం ఉండదని అభిప్రాయపడ్డారు. బీజేపీ వ్యతిరేక ఓటు వైసీపీకి పడుతుందని అభిప్రాయపడ్డారు. టీడీపీ, బీజేపీ, జనసేన మూడు కలిస్తే.. ఎన్నికల్లో క్రిస్టియన్లు, మైనార్టీలు జగన్‌కి ఓట్లు వేసే పరిస్థితి ఉందన్నారు. అప్పుడు జగన్ మళ్లీ గెలుస్తారని జోస్యం చెప్పారు. జగన్ రాజకీయ దత్త పుత్రుడన్న నారాయణ..మోదీ కాళ్ళ దగ్గర జగన్ ఉన్నారంటూ నారాయణ విమర్శించారు.ఏపీలో పొత్తులపై సీపీఐ నారాయణ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

# హోటల్ బిజినెస్ లోకి సల్మాన్



బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ కొత్త వ్యాపారంలోకి అడుగుపెడుతున్నాడు. ముంబైలోని బీఎంసీలో ఒక స్టార్ హోటల్ నిర్మించనున్నాడు. ఇందుకోసం బీఎంసీ నుంచి అనుమతి కూడా తీసుకున్నాడు సల్మాన్. అయితే ముందు ఇక్కడ రెసిడెన్షియల్ సొసైటీని ఏర్పాటు చేయాలనుకున్నాడు కానీ.. ఇప్పుడు హోటల్ కట్టడంపై దృష్టి పెట్టాడు. ఇది ముంబైలోని బాంద్రా కార్టర్ రోడ్‌లో 19 అంతస్తుల్లో విలాసవంతంగా నిర్మించబడుతోంది. ఇక హోటల్ ను సల్మాన్ ఖాన్ తన తల్లి సల్మా ఖాన్ పేరు మీద తీసుకున్నాడు. ముంబైలోని బాంద్రాలో సముద్ర ప్రాంతానికి ఎదురుగా ఉండనున్న ఈ హోటల్‌లో మొత్తం 19 అంతస్తులు ఉంటాయి. బ్లూప్రింట్ ప్రకారం.. హోటల్ మొదటి, రెండవ అంతస్తులలో ఒక కేఫ్, రెస్టారెంట్ ఉంటుంది. మూడో అంతస్తులో జిమ్‌తో పాటు స్విమ్మింగ్ పూల్ ఉంటుంది. నాలుగో అంతస్తు సర్వీస్ ఫ్లోర్‌గా, 5, 6 అంతస్తులలో కన్వెన్షన్ సెంటర్ ఉండనుంది. ఏడో అంతస్తు నుంచి 19వ అంతస్తు వరకు హోటల్ నిర్మిస్తారు. అత్యాధునిక హంగులతో నిర్మితం కానున్న ఈ హోటల్‌లో.. సకల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఇక ఈ హోటల్ కోసం ప్రతినెలా రూ.1.5 లక్షలు చెల్లించనున్నాడు సల్మాన్.

# జస్ట్ ఏ మినిట్' టీజర్‌కు చక్కని స్పందన!



అభిషేక్ పచ్చిపాల, నాజియాఖాన్, వినీషా, ఇషిత నటీనటులుగా రూపొందుతున్న చిత్రం 'జస్ట్ ఏ మినిట్'. రెడ్ స్వాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంతో కలిసి డా.ధర్మపురి ప్రకాష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూర్ణస్ యశ్వంత్ దర్శకుడు. నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెన్సార్ పనుల్లో ఉంది. ఇటీవల ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్ చూసిన ప్రతి ఒక్కరు చక్కని ప్రశంసలు అందించారు. చిత్ర బృందానికి శు భాకాంక్షలు తెలిపారు. త్వరలో చిత్రాన్ని థియేటర్‌లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

దర్శక నిర్మాతలు మాట్లాడుతూ "చక్కని ప్రేమకథతో సాగే వినోదాత్మక చిత్రమిది. 'ఏడు చేపల కథ' సినిమాతో ప్రేక్షకాదరణ పొందిన అభిషేక్ పచ్చిపాల ఇందులో హీరోగా చక్కని నటన కనబర్చారు. ఆయన సినిమా సినిమాకు డిఫరెంట్ జానర్ కథలు ఎంచుకుంటున్నారు. 'ఏడు చేపల కథ'తో ఎంటర్‌టైన్‌మెంట్, 'వైఫై' చిత్రంతో ఫ్యామిలీ డ్రామాతో అలరించారు. ఇప్పుడీ చిత్రంతో కామెడీ, లవ్ ఎంటర్‌టైనర్‌తో అలరించనున్నారు. జబర్దస్త్ ఫణి కామెడీ హైలైట్‌గా ఉంటుంది. టీజర్‌కు చక్కని స్పందన వస్తోంది. 'బుల్లెట్ బండి'తో పాపులర్ అయిన ఎస్.కె.బాజీ ఈ చిత్రానికి చక్కని బాణీలు అందించారు. పదహారేళ్ళ రేయాన్ మహ్మద్ ఈ చిత్రం టైటిల్ ట్రాక్ చేయడం విశేషం. ఇందులో ఉన్న నాలుగు పాటలు ఆకట్టుకుంటాయి. ప్రస్తుతం సెన్సార్ పనుల్లో ఉంది. త్వరలో సినిమాను విడుదల చేస్తాం' అని అన్నారు.




# 'మేమ్ ఫేమస్' కు యు/ఎ సెన్సార్ సర్టిఫికేట్



లహరి ఫిల్మ్స్,చాయ్ బిస్కెట్ ఫిలింస్ రెండోసారి కలిసి చేస్తున్న 'మేమ్ ఫేమస్' సుమంత్ ప్రభాస్ ప్రధాన పాత్రోలో నటిస్తూ దర్శకత్వ వహించిన తొలి చిత్రం. మంచి విలేజ్ ఫన్ డ్రామా గా రూపొందిన ఈ చిత్రంలో మణి ఏగుర్ల, మౌర్య చౌదరి, సార్య , సిరి రాసి ఇతర ప్రధాన తారాగణం. అనురాగ్ రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్ నిర్మించారు.

పాజిటివ్ బజ్ తో దూసుకెళుతున్న ఈ చిత్రం సెన్సార్ ఫార్మాలిటీస్ పూర్తి చేసుకుంది. చిత్రానికి సెన్సార్ బోర్డ్ జ/ం సర్టిఫికేట్ ఇచ్చింది. 2:29:59 సినిమా రన్‌టైమ్ లాక్ చేశారు. ఇందులోనే టైటిల్ క్రెడిట్‌లు, కమర్శియల్స్ ఉంటాయి. ఈ చిత్రం యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా హిలేరియస్ వినోదం కూడుకున్నదని ప్రమోషనల్ కంటెంట్ సూచించినప్పటికీ, ఈ చిత్రం కుటుంబ ప్రేక్షకులను కూడా సమానంగా మెప్పిస్తుంది. దీనికి తగిన భావోద్వేగాలు కూడా ఉంటాయి. సుమంత్ ప్రభాస్ చాలా సమర్ధవంతంగా హ్యాండిల్ చేసాడు. అతని రైటింగ్ మేజర్ అసెట్. శ్యామ్ దూపాటి సినిమాటోగ్రఫీ , కళ్యాణ్ నాయక్ సంగీతం ఇతర పాజిటివ్ అంశాలు.ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ని, బండనర్సంపల్లిలో పాత్రలతో వారు తిరుగుతున్న ఎక్స్ పీరియన్స్ ని అందిస్తుంది.

మే 26న మేమ్ ఫేమస్ థియేటర్లలో విడుదల కానుంది







Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950